హైదరాబాదు ఎడిషన్

304896.

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

ఉదయం

హైదరాబాదు

మంగళవారం

27-4-1976

THE ANDHRA PATRIKA
Regd. H/HD-231

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 63
సంచిక : 25
పుటలు : 6
వెల : 25 పైసలు

ఆంధ్రపత్రిక దినపత్రిక
చందా రేట్లు
విడి పత్రిక – 0-25 పైసలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు –	రు. 88-00	95-20
ఆరు మాసములకు –	రు. 44-00	47-60
3 మాసములకు –	రు. 22-50	24-30
1 మాసమునకు –	రు. 7-50	—

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	న్యూస్ ఏజెంటు ద్వారా రు. పై	పోస్టు ద్వారా రు. పై
సంవత్సర చందా	31-20	33-80
ఆర్నెల్ల సంవత్సర చందా	15-60	16-90
మూడు మాసములకు	7-80	8-45

మేనేజరు, ఆంధ్రపత్రిక



దేశోద్ధారక, విశ్వదాత, కళాప్రపూర్ణ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు 108 వ జయంతి సందర్భంగా ఆదివారం 26 వ హైదరాబాదులోని ఆంధ్రపత్రిక కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయబడిన సమావేశంలో దేశోద్ధారక స్మారకోపన్యాసం చేసిన డా. సి. నారాయణ రెడ్డికి ఆంధ్రపత్రికాధిపతులు శ్రీ శివలెంక రాధాకృష్ణ, డా. దివాకర్ల వెంకటావధానిద్వారా వెయ్యినూటపదహార్లు బహూకరించినప్పటి చిత్రం.

గంగా జలాల పంపిణీ వివరాల మదింపుకు భారత్, బాంగ్లాదేశ్‌ల నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: గంగాజలాల పంపిణీ గురించిన వివరాలను పరిశీలించి, మదింపుచేయడానికి ఉన్నతస్థాయి ప్రతినిధి వర్గాలను నియమించి చేసుకోవాలని భారత, బాంగ్లాదేశ్‌లు నిశ్చయించాయి.

ఇరిగేషన్ శాఖలో అడిషనల్ కార్యదర్శి శ్రీ సి. సి. పటేల్ నాయకత్వాన ఏడుగురు సభ్యులుగల భారత ప్రతినిధివర్గం ఢాకాకు వస్తుంది. నేడు బయలుదేరుతున్నది. ఉప నాయకుడుగా విదేశ వ్యవహారాల శాఖలో అడిషనల్ కార్యదర్శిగా వున్న శ్రీ జె. సి. అజ్మాని వ్యవహరిస్తారు. భారత ప్రతినిధివర్గం బాంగ్లాసందర్శన తరువాత బాంగ్లాదేశ్ ప్రతినిధివర్గం ఢాకాకు వస్తుంది. విదేశ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు ఈ విషయం వెల్లడిస్తూ నదిలో నీరు తక్కువగా వుండేకాలంలో జలాల పంపిణీ సామరస్య పరిష్కారం కాగలదని భారత ప్రభుత్వం విశ్వసిస్తున్నట్లు చెప్పారు. రెండు దేశాలమధ్య ఇంకా చక్కని అవగాహన పెంపొందడానికి సాంకేతిక స్థాయిలో జరిగే ఈ చర్చలు దోహదం చేయగలవన్నారు.

భారతప్రభుత్వమే ఇట్టి చర్చలు జరగాలని సూచించింది. ప్రతినిధివర్గాన్ని పంపడానికి నిశ్చయించింది. తాముకూడా ఇట్టి ప్రతినిధివర్గాన్నే పంపగలమని బాంగ్లాదేశ్ తెలియజేయగా భారత్ అంగీకరించింది.

ఫరక్కా బరాజ ఫీడర్ కాలువ నిర్వహణ మూలంగా ఇరిగేషన్ సదుపాయ రాకపోకలు, మొదలైన వాటిపైన, కలకత్తా రేవుకు హాల్దియా ప్రయోజనం పైన ఎలాంటి ప్రభావాలు, ఫలితాలు కలిగేది చూడడానికి వస్తుందాలు గురించి చర్చించేందుకు కూడా ఈ సమావేశాలు అవకాశ మిస్తాయి.

సమకాలీన వాతావరణం: పత్రికలకు చెన్నారెడ్డి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 27 : పత్రికలు సమకాలీన వాతావరణాన్ని ప్రతిబింబించాలని, ముందు తరాల వారికి ఈ నాటి పరిస్థితులను తెలియ జెప్పేవిగా వుండాలని ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా. మర్రి చెన్నారెడ్డి అన్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ కదలి మాస పత్రికను ఆవిష్కరిస్తూ పూర్వ కవుల రచనల వల్ల, ఆనాటి సాంఘిక వ్యవస్థ గురించి, ఇతర విషయాల గురించి మన ఎలా తెలుసుకోగలుగుతున్నామో అలాగే మన తరువాతి తరాలవారు ఈనాటి పత్రికలలో ఈ నాటి పరిస్థితులను చూడగలగాలని ఆయన అన్నారు.

కొత్త ఆలోచనలను, కొత్త భావాలను రేకెత్తించి నిర్మాణాత్మక విప్లవాన్ని తీసుకు రావడానికి పత్రికలు కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు. పత్రికలలో భారతీయత్వం, నూతనత్వం కనిపించాలన్నారు.

పత్రికలపై వచ్చిన ఆంక్షలను గురించి అపోహలు వున్నాయని, అబద్ధాలు వ్రాయడంపై ఆంక్ష వున్నదే తప్ప అసలు విషయం వ్రాయడంపై ఆంక్షలు లేవని అన్నారు.

సభకు రాష్ట్ర చేనేత మంత్రి శ్రీ కె. వి. కేశవులు అధ్యక్షత వహిస్తూ, పత్రికలు నిత్య జీవితంలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలు చర్చించాలని సూచించారు.

సినీ జర్నలిస్టు సంపాదకులు శ్రీ కోటేశ్వరరావు కూడా ప్రసంగించారు.

తొలుత శ్రీ భుజంగరావు స్వాగతం చెప్పారు.

రాజధానిలో స్వాగతం

హైదరాబాదు, ఏప్రిల్ 27: ఉత్తర ప్రదేశ్ గవర్నరు డా. మర్రి చెన్నారెడ్డి నిన్న ఉదయం ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్ వచ్చారు. విమానాశ్రయంలో మంత్రులు, అధికారులు, అనధికారులు వారికి హృదయపూర్వక స్వాగత మిచ్చారు. అక్కడి నుంచి వారు కారులో లాలాగూడాలోని వారి నివాసానికి వెళ్లారు. అనేక మంది మిత్రులు వారి బసలో కలుసుకున్నారు. రేపు గూడా ఇక్కడే ఉంటారు.

డా. చెన్నారెడ్డి ఏప్రిల్ 28 వ తేదీ మధ్యాహ్నం విమానంలో తిరుపతి వెడతారు. మరునాడు సాయంత్రం విమానంలో హైదరాబాద్ వస్తారు.

డా. చెన్నారెడ్డి ఏప్రిల్ 30 నుంచి మే 2 వ తేదీదాకా సికింద్రాబాద్‌లో ఉంటారు. మే 3 వ తేదీ ఉదయం విమానంలో బయలుదేరి బెంగుళూరు చేరి రాజభవన్‌లో బస చేస్తారు. మధ్యాహ్నం 2 గం. లకు బయలుదేరి రాత్రి 8—30 గం. లకు శృంగేరి చేరుకుంటారు. 4 వ తేదీ శంకర జయంతి ఉత్సవాలలో పాల్గొంటారు. మే 5 వ తేదీ ఉదయం 7—30 గం. లకు శృంగేరి నుంచి కారులో బయలుదేరి మధ్యాహ్నం 2—30 గంటలకు బెంగుళూరు రాజభవన్ చేరుకుంటారు. ఆ రోజు సాయంత్రం విమానంలో బయలుదేరి హైదరాబాద్ వస్తారు. మే 6 వ తేదీ ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లి అక్కడినుండి రాత్రికి లక్నో వెడతారు.

రైల్వే కండక్టరు కార్యదీక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 27: నాగపూరు నుంచి మొన్నరాత్రి బల్లార్షాకు జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో ఎ. సి. కోచ్‌లో ప్రయాణం చేసిన వ్యక్తి తన అసలు టికెట్‌ను నాగపూరు వద్దనే పాడావిడిలో ఎక్కేటపుడు పోగొట్టుకున్నాడు. మళ్లీ ఇంకొక టికెట్ కొన్నాడు. కండక్టరు గార్డు తివారి మొదటి టికెట్‌ను వెతికి తెచ్చివ్వాడు. 10 ని. లలో ఆ టికెట్ సొమ్ము వాపసు చేయించాడు.

ఆ ప్రయాణికుడు కోచిన్‌లో ఒక కంపనీ కంట్రాక్టరు. అతను సెంట్రల్ రైల్వే అధికారులకు ఆ కండక్టరును ప్రశంసిస్తూ లేఖ వ్రాశాడు.

నగలు రొక్కం దోపిడీ

హైదరాబాదు, ఏప్రిల్ 27: నిజామాబాదు జిల్లా వల్లభాపురంలో 24 రాత్రి ఒక సాయుధ ముఠా ఒక ఇంటిపై దాడిచేసి అందులో వున్నవారిని గాయపరచింది. 4875 విలువగల రొక్కం, నగలు ఎత్తుకుపోయారు.

సామాజిక చైతన్యమే నేటి కవిత్వానికి ధ్యేయం: డా. సి. నారాయణరెడ్డి వివరణ

రాజధానిలో దేశోద్ధారక స్మారక ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27: సాంఘిక చైతన్యమే ఈ నాటి కవిత్వానికి పరమ ధ్యేయమని ప్రముఖ కవి డాక్టర్ సి. నారాయణ రెడ్డి విన్న సాయంత్రం ఇక్కడ ఆంధ్రపత్రిక కార్యాలయ ఆవరణలో జరిగిన సభలో దేశోద్ధారక స్మారక ప్రసంగం చేస్తూ అభిభాషించారు.

సభకు ఆచార్య దివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహించారు. కవిత్వం, చైతన్యం అనే అంశంపై డాక్టర్ నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ, ఆవేశం లేనిదే కవిత్వం లేదని, శతాబ్దాలు లేదని, అయితే ఆవేశానికి అవధులు అవసరమని అన్నారు.

తొలుత 'ఆంధ్రపత్రిక' సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ ఆహూతులకు స్వాగతం చెబుతూ, ఏటా దేశోద్ధారకుని జయంతి జరుగుతూ వుండేదని, గత ఏడాది నుండి శ్రీ వేటూరి సదాశివం సూచన మన్నించి దేశోద్ధారక స్మారకోపన్యాసాలు ప్రారంభించామని అన్నారు. స్మారక ప్రసంగం చేసినందుకు "ఆంధ్రపత్రిక" పక్షాన శ్రీ రాధాకృష్ణ గారు ఆచార్య వెంకటావధాని గారి ద్వారా డాక్టర్ నారాయణ రెడ్డికి రూ. 1116 అందిచ్చి సత్కరించారు.

డాక్టర్ నారాయణ రెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, బుర్రతో చూచి బుద్ధితో వ్రాస్తే కవిత్వం పుట్టదని, అనుభూతితో చూచి, ఆవేశంతో వ్రాస్తే కవిత్వం పుడుతుందని అన్నారు. "ఉద్రేకం కవిత్వానికి ప్రాణాధార శక్తి వాడు. రసావేశం కావాలి. రసావేశం కళావృద్ధికి దారి చీస్తుంది. అందుకు వాల్మీకికి కలిగినది రసావేశం... ఫలితం రామాయణ మహా కావ్య సృష్టి. ఇతరగుణ సమేతునిలో కలిగేది రసావేశం" అని డాక్టర్ నారాయణ రెడ్డి వివరించారు.

డాక్టర్ నారాయణరెడ్డి ఇలా అన్నారు: "కవికి రాజుపం అవసరం. ఆవేశం లేనిదే సృష్టి లేదు. ఉద్రేకంలో గాక, హృదయపు లోతు ఆవేశంలో కవి సమాధిలో స్థిరత్వాన్ని, ప్రశాంతతను నెలకొల్పుతాడు. కవిలో వచ్చే ఆవేశం కవిత్వానిగా, ధర్మానిగా. దానికి ఒక లక్ష్యం, లక్షణం వుంటుంది. కవిలో రాజసం రసావేశానికి దారి తీస్తుంది. అది ఉత్తమ కావ్యసృష్టికి దోహదం చేస్తుంది."

ఆవేశం కలవారంతా కవులు కారంటూ డాక్టర్ నారాయణరెడ్డి ఇలా వివరించారు: "ఆవేశం తూకంలో పడినప్పుడు ఉత్తమ రసానుభూతి కలుగుతుంది. ఏమి చెప్పాలను కున్నదో దానికన్నా, ఎలా చెప్పాలనుకున్నదానిలో విస్మయ రహస్యాలు వున్నాయి. దర్శనం, స్పర్శనం కవికి ముఖ్యం. కవిగాంచిన దాని కిచ్చే రూపమే కవిత్వం. కవి చూచేదానిలో అనుభూతి చోటిస్తే బడుతుంది. కవి తాను గాంచిన విషయాన్ని రమణీయంగా చెప్పడం, వర్ణించడంలో సారస్యం వుంది. కవి చెప్పే తలచింది దాచి చెప్పడం, శ్లేష పెట్టడం, గొప్ప కవిత్వమనే భావం వుంది. సూక్ష్మంగా చెబితే సమగ్రత, పరిపూర్ణత రాదని, కవి ఉపమానాల కోసం వెతుకుతాడు. అయితే కవి సందేశాన్ని, అభిప్రాయాన్ని చెప్పడానికి పదాల వ్యయం పనికి రాదు" అని ఆయన అన్నారు.

కవిత్వం, చైతన్యం అనే అంశాన్ని డాక్టర్ నారాయణ రెడ్డి వివరిస్తూ, ఒకప్పుడు పారమార్థికమైనది, పారలౌకిక మైనది చైతన్యం అనేవారని, ఇప్పటి చైతన్యం లౌకికమైనది అని అన్నారు. సాంఘిక చైతన్యమే నేటి కవిత్వ పరమ ధ్యేయం. ఈ పూర్వరంగంలో అభ్యుదయ కవుల రచనలు వుంటున్నాయి. సమాజంలో చిరకాలంగా అణగారిన వర్గాలు, బలహీన వర్గాలు, తమ హక్కులకై పోరాడుతున్న సమయం ఇది. సమ సమాజ స్థాపన లక్ష్యం గమ్యంగా రచన, కవితా వ్యాసంగం పురోగమిస్తోంది. ప్రతిపాదన చైతన్యం కవికి ఇప్పుడు కవితా వస్తువు అని ఆయన వివరించారు.

తొలి తెలుగు సాహిత్యంలో సమస్త సంస్కృత సాహిత్య ప్రక్రియలు పుట్టిందు వల్ల మేలే కలిగిందని డాక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. నన్నయ రాజరాజనరేంద్రుని కోరిక, ఆదేశం మేరకు వ్యాసభారతాన్ని అనువదించారని, అదే ఆయనలో లోపమని, ఆయన స్వతంత్రంగా రచనకు పూనుకొన్నట్లయితే తెలుగుగడ్డ జీవనాడిని పలికించే రచన చేసి వుండేవారని డాక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

పోతనలోని చైతన్యం స్వీయ తరణానికి దారి తీసిందని, తమ అభీష్టంతోనే ఆయన భాగవతానువాదం చేసి, తెలుగు భారతికి సేవ చేశారని డాక్టర్ నారాయణ రెడ్డి చెప్పారు.

భావ కవిత్వం, సంస్కరణ కవిత్వం, అభ్యుదయ కవిత్వం మూడింటిలోనూ చైతన్యం వుందని, అయితే అభ్యుదయ కవిత్వంలోని చైతన్యం తలమానికమైనదని ఆయన అభివర్ణించారు.

అభ్యుదయ కవి పురోగమి. ప్రజలను అభ్యుదయ పథం వైపు తీసుకు వెళ్లడమే అతని ధ్యేయం. భావ కవుల్లో, వ్యక్తిస్వేచ్ఛ ప్రధానమైనది. శ్రీ జాషువా కవిత్వం వర్గ వ్యవస్థ పరంగా చైతన్య వంతమైనదని డాక్టర్ నారాయణ రెడ్డి తెల్పారు. అభ్యుదయ కవిత్వంలోని హింసా, ఉగ్రవాద ధోరణులు కాలగర్భంలో కలిసిపోగలవని ఆయన వివరించారు.

దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు గారిని తాము చూడక పోయినప్పటికీ ఎలా విన్నామని, వారి చేతికి ఎముక లేదని, వారి మనసు వెండి మనసు అని డాక్టర్ నారాయణ రెడ్డి బోధార్థపరిచారు.

సభాధ్యక్షులు ఆచార్య దివాకర్ల వెంకటావధాని తమ అధ్యక్షోపన్యాసంలో దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు గారు హనుమంతా సమగ్ర మూర్తి అని, ఆంధ్ర మాత పుత్రులలో అగ్రగణ్యులని ప్రస్తుతించారు. దేశోద్ధారక స్మారకోపన్యాసాలను ఏర్పరచడం ద్వారా "ఆంధ్ర పత్రిక" సంపాదకులు శ్రీ రాధాకృష్ణ ప్రవేశ పెట్టిన సంప్రదాయాన్ని శ్రీ వెంకటావధాని అభినందించారు.

"దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు గారు దేశానికి, తెలుగు జాతికి చేసిన సేవ అపారమైనది. ఆయనకు గల దేశోద్ధారక, విశ్వదాత, కళాప్రపూర్ణ బిరుదములు అన్వర్థకములు" అని శ్రీ వెంకటావధాని పేర్కొన్నారు.

"దేశ స్వాతంత్ర్య పోరాటంలో శ్రీ నాగేశ్వరరావు పంతులు గారికి విశిష్ట స్థానం వుంది. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పంతులు గారి స్థానం అగ్రగణ్యమైనది. విశ్వమానవకు దానము చేసిన సత్పురుషులు ఆయన. రాజకీయ, సాంఘిక, సాహిత్య, సాంస్కృతిక, మత రంగాలకు పంతులు గారు చేసిన సేవకు ఆంధ్రజాతి ఎల్ల కాలము ఋణపడి వుంటుం" దని శ్రీ అవధాని చెప్పారు.

"ఆంధ్ర సారస్వత లోకం సంస్మరించతగిన దివ్య నామము నాగేశ్వరరావు పంతులు గారు. ఆయనలో మత సంప్రదాయ నిష్ఠ వున్నప్పటికీ, దాతృత్వంలో, సహాయం చేయడంలో ఆయన తరతమ భేదాలు పాటించ లేదు. ముఖ్యంగా హరిజనోద్ధరణకు శ్రీ నాగేశ్వరరావు పంతులు గారు చేసిన సేవ చిరస్మరణీయము" అని శ్రీ వేంకటావధాని విమర్శించారు.

ఈ సమావేశానికి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, చేనేత పరిశ్రమాభివృద్ధి శాఖమంత్రి శ్రీ కె. వి. కేశవులు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ గొల్లపూడి వెంకటరామ శాస్త్రి, ప్రభుతులు, పలువురు నగర ప్రముఖులు, శాసన సభ్యులు, కవులు, రచయితలు హాజరయ్యారు.

ఆంధ్రపత్రిక ప్రధాన విలేఖరి శ్రీ పి. వి. ఆర్. శర్మ వందన సమర్పణ చేశారు.

రాజధానిలో బాలబాలికల సంక్షేమానికి కొత్త ప్రాజక్టు

హైదరాబాదు, ఏప్రిల్ 27: శిశు సంక్షేమానికి సంబంధించిన అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు ప్రాజక్టు నగరంలోని కొన్ని వార్డులలో ప్రవేశపెట్టబడుతుంది. ఇది 8 నుంచి 10 ఏండ్ల కాలంలో క్రమక్రమంగా అమలు జరుగుతుంది. ఇందుకు సాలీనా రు. 5 లక్షలు ఖర్చవుతుంది. అర్బన్ ఇండో—డచ్ ప్రాజక్టు దీనిని ఆరోగ్య, గృహనిర్మాణ, స్థానికశాఖలు, నగర పాలక సంఘం, పట్టణాభివృద్ధి వ్యవస్థ (యు. డి. ఏ.) సహకారంతో ఇది అమలు చేస్తారు. చంటి పిల్లలతో పాటు, 16 ఏండ్ల వయసువరకు బాలబాలికల జీవన ప్రమాణం పెరుగువరకడం దీని ప్రధాన ఉద్దేశం.

6 నెలల నుంచి 2 సంవత్సరాల వయసువరకు వుండగల పిల్లలకు ప్రాథమిక విద్య మెరుగుపరచడం, యువతులకు మహిళా మండలుల ఏర్పాటు, వయోజన విద్య, గ్రంథాలయాల ఏర్పాటు మొదలయిన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

19 వార్డులోను, 20 వ వార్డులోని 1, 2 బ్లాక్‌లలోను 55 వేల మందికి ఈ ప్రాజక్టు వర్తింపజేయబడుతుంది. ఖర్చులో 60 శాతం ఇండో— డచ్— ప్రాజక్టు భరిస్తుంది. మిగతా 40 శాతం ప్రభుత్వశాఖలు, నగర పాలక సంఘం, యు. డి. ఏ. స్వచ్ఛంద సేవా సంస్థలు తలా 10 శాతం వంతున భరిస్తాయి.

ఈ వివరాలు ప్రాజక్టు అధికారి ఒకరు తెలిపారు. ప్రజలు చొరవ తీసుకునేవరకు ఏ కార్యక్రమం ప్రారంభించబడదు. షరతులను, నియమాలను అంగీకరించడానికి, త్రోసి పుచ్చడానికి కుటుంబాలకు స్వేచ్ఛ వుంటుంది. ఆర్థిక— సాంఘిక ప్రతిపత్తిరీత్యా తక్కువ స్థాయిలో వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

నిర్ణీత కాలంలో ఈ ప్రాజక్టును ఆయా ప్రాంతాలలో అమలు జరిపిన ఇండో—డచ్ ప్రాజక్టు రంగం నుంచి తప్పుకుని ఆ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి లేదా స్వచ్ఛంద సంస్థలకు అప్పగిస్తుందని ఈ అధికారి వివరించారు.

పట్టణ భూముల పరిమితి చట్టం క్రింద 20 వేల స్టేట్‌మెంట్లు దాఖలయ్యే సూచన

హైదరాబాదు, ఏప్రిల్ 26: హైదరాబాదు నగర ప్రాంతంలో పట్టణ భూముల పరిమితి చట్టం క్రింద జూన్ 15 నాటికి మిగుల భూముల విషయమై దాదాపు 20 వేల వివరణ పత్రాలు దాఖలు కాగలవని తెలుస్తోంది.

ఈ చట్టం పట్టణాల భూములపై పరిమితికి మించిన భూమిని ప్రభుత్వం సేకరించే అధికారాన్నిస్తోంది. చట్టం క్రింద గుర్తించబడిన ప్రాంతంలో భవనాల నిర్మాణాన్ని, బదిలీని క్రమబద్ధం చేస్తోంది. హైదరాబాదు ప్రాంతం ఈ చట్టం క్రింద 'బి' తరగతి ప్రాంతంగా పరిగణించబడింది. భూమి గరిష్ఠ పరిమితి ఇక్కడ వెయ్యి చదరపు మీటర్లు.

నగర పాలక సంఘ ప్రాంతం కాక, ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రాంతం, కంటోన్మెంటు, లాలాగూడా, బోయిన్‌పల్లి, జవహర్‌నగర్ పూర్, మల్కాజిగిరి, అల్వాల్, ఉప్పల్ ఖుర్దా, బాలానగర్, ఫతేనగర్, నూనా బోలారం, కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంత పరిసరాలు, మరో 70 గ్రామాలు పూర్తిగాలను, 59 గ్రామాలలో కొన్నికొన్ని భాగాలు ఈ హైదరాబాదు మహానగర ప్రాంతంక్రిందకు కమిషనర్ శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి, ఈ చట్టం అమలు జరిపే అధికారి శ్రీ ఏ. ఎల్లియుప్పన్ ఇవాళ ఒక పత్రికా సమావేశంలో ఈ వివరాలు తెలియచేశారు.

ఈ చట్టం క్రింద ఎవరెవరి భూములు రాగలవో ప్రాథమిక సర్వే జరుపనున్నట్లు శ్రీ ఎల్లియుప్పన్ చెప్పారు. మిగులు భూముల వివరాలు దాఖలు కావల్సింది ఈయన ముందే, ఖాళీ స్థలాల వివరాలు సేకరిస్తున్నామని, 1975 ఫిబ్రవరి తరువాత జరిగిన స్థలాల మార్పిడి పరిశీలన జరుగుతుందని వివరించారు. ఇంతవరకు నలుగురైదుగురు ఈ వివరాలు దాఖలు చేశారు.

ఈ చట్టం క్రింద ఒక వ్యక్తి, ఆయన భార్యలు, పైనర్లు, పిల్లలు, ఒక కుటుంబం క్రిందకు వస్తారు.

వ్యవసాయం కోసం ఉపయోగించే భూములుగా రెవిన్యూ లెక్కలో నమోదైన నాటికి ఈ పరిమితి చట్టం వర్తించదు. చట్టం క్రింద గుర్తింపబడిన అన్ని ప్రాంతాలలో ఉన్న వ్యవసాయేతర భూముల వివరాలన్ని వారు దాఖలు చేసే వివరణపత్రంలో తెలియచేయాలి. ఏ నోటిఫైడ్ ప్రాంతంలో ఎక్కువ భూమి ఉంటుందో అక్కడి అధికారి ముందే ఈ వివరాలు దాఖలు కావాలి.

గడువులోగా మిగులు భూముల వివరాలు దాఖలు చేయనివారికి రెండేండ్ల జైలు శిక్షగాని, రు. 5000 జరిమానా గాని, లేక రెండూగాని విధించవచ్చు. ఈ చట్టం అమలు చేసే అధికారికి తెలియకుండా ఎవరు తమ మిగులు భూములు బదిలీ చేయరాదు. పరిమితికి లోపుభూములు ఉన్నవారైతే ఈ విషయం తమకు తెలియచేసే, తమ అనుమతితోనే అమ్ముకోవాలి. తెలియచేసిన 60 రోజుల్లోగా ప్రభుత్వం తనకు ఆ స్థలం కావాలని అడగక పోతే అప్పుడు తాను ఎవరికైనా సంతదారు అమ్ముకోవచ్చు.

మిగులు భూమి ఉండి, బలహీనవర్గాల వారికి 80 శాతాన్ని మించకుండా నివాస గృహాలు కట్టించి ఇచ్చే అనుమతి పొంది వున్నవారు, ఆ విషయం మే 16 లోగా తమకు తెలియజేయాలని శ్రీ ఎల్లియుప్పన్ చెప్పారు.

కరీంనగరంలో విద్యార్థిని ఆత్మహత్య

కరీంనగరం, ఏప్రిల్ 27: పరీక్ష బాగా రాయలేదని మందలించడంవల్ల ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఒకటి తెలియ వచ్చింది.

కుమారి అరుణ స్థానిక ప్రభుత్వ కళాశాలలో బి. ఎస్. సి. ఫైనలు పరీక్షలు రాసింది. ఆమె పరీక్షలు సరిగా రాయలేక పోయింది. సోదరుడు మందలించగా, ఫుడ్‌కార్పొరేషన్‌వారి గిడ్డంగులకు దగ్గరగా వున్న ఒక బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నట్టుగా తెలుస్తున్నది.

17 వ తేదీన బావిలో పడివున్న శవాన్ని కనుగొన్నారు. మొదట్లో అమెను ఎవరో గుర్తుపట్టలేకపోయారు. శవాన్ని పోస్టుమార్టంచేసి అంత్యక్రియలు జరిపించేశారు. ఆ తరువాత, పోలీసులు దుస్తులను బట్టి దగ్గర బంధువులు గుర్తించినట్లు తెలుస్తున్నది.

సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ టి. సుదర్శన్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీ ఎస్. సత్యనారాయణ కేసు దర్యాప్తు చేశారు. (స్వ. వి.)

విపణి విదేశాలకు బొగ్గు ఎగుమతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: భారతదేశం జపాన్ బొగ్గు మార్కెట్‌లో తొలిసారిగా వచ్చే అవకాశాలు పొరదేశాలకు రెండు నౌకలతో ప్రవేశిస్తుంది. ఒక్కొక్క నౌక 25 వేల నుంచి 30 వేల టన్నుల సరకు వాహక శక్తి కలిగివుంటుంది.

భారత ప్రభుత్వ ఏర్పాటు ఇటీవల కొన్ని విపణి చేశాయి. సంప్రదించిన పలితంగా ఈ ఎగుమతులకు నిర్ణయం జరిగింది.

నాగార్జునసాగర్‌కు 110 కోట్ల ప్రపంచ బాంకు ఋణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27 : నాగార్జున సాగర్‌కు ప్రపంచ బాంకు సహాయాన్ని సంపాదించిన మన అధికారి బృందము తిరిగి వచ్చారనీ, ఏటా ఇరవై రెండు కోట్ల చొప్పున అయిదేళ్లలో నూటపదికోట్ల రూపాయల చొప్పున ఖర్చుచేస్తే కుడి, ఎడమ కాలువల పనులు పూర్తి అయి, ప్రాజెక్టు ఆదిలో కలలు కన్న ఫలితాలు రాగలవన్నారు.

శ్రీశైలం, నాగార్జున సాగర్ నిర్మాణ పథకాలకు విదేశీ సహాయం లభించడంలో అసహనాలు వస్తాయి అయితే ఆంధ్ర ప్రదేశ్ సమస్యలు పరిష్కారమయినట్లే అని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు. అదిగాక రాష్ట్రప్రభుత్వం ఏటా పద్దెనిమిది కోట్ల రూపాయల చొప్పున ఖర్చుచేస్తే కుడి, ఎడమ కాలువల పనులు పూర్తి అయి, ప్రాజెక్టు ఆదిలో కలలు కన్న ఫలితాలు రాగలవన్నారు.

సమస్యాభాగ్యాలలో తులతూగ గలవన్నారు.

శాసన మండలి స్థానాలకు ఎన్నికలు

స్థానికసంస్థలనుండి శాసన మండలికి జరుగనున్నవి పట్టభద్రుల నియోజకవర్గాలు ఎన్నికలు ఎన్నికల కమిషను వారి సలహాపైననే ఆపివేయబడినవని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు. ఇది రాష్ట్రప్రభుత్వ ఇచ్ఛ మాత్రం గాదన్నారు. ఉపాధ్యాయుల, పట్టభద్రుల స్థానములకు, శాసన సభ నుండి ఎన్నిక గావలసిన స్థానములకు ఎన్నికలు శాసన మండలికి జరుగనున్నవి, భావిలోచేయు నామినేషన్ సభ్యుల స్థానాలు భర్తీచేయబడుతవన్నారు.

రష్యా రక్షణ మంత్రి మృతి

మాస్కో, ఏప్రిల్ 27 : రష్యా రక్షణ మంత్రి మార్షల్ ఆండ్రీ గ్రెచ్కో నిన్న హఠాత్తుగా మరణించారు. టాస్ వార్తాసంస్థ ఈ విషయం తెలియచేసింది

మద్రాస్ - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణకాలం నాలుగు గంటలు తగ్గింపు

హైదరాబాద్, ఏప్రిల్ 27: మద్రాస్—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ మే 1 నుండి ఏసెల్ ఇంజన్‌తో, ఎలక్ట్రిక్ లోకోతో నడుస్తుంది. ప్రయాణ కాలం 4 గంటలు తగ్గుతుంది. హైదరాబాద్‌లో సాయంత్రం 4—30 గంటలకు బయలుదేరి మర్నాటి ఉదయం 6—55 గంటలకు మద్రాస్ చేరుతుంది. ఈ రైలులో 24 ఫస్ట్‌క్లాస్ బెర్త్‌లు, 118 సెకండ్ క్లాస్ స్లీపర్ బెర్త్‌లు, 24 టూటైర్ బెర్త్‌లు, 80 సీట్లు అదనంగా వుంటాయి. రిజర్వుడు లేని సీట్లు మరో 160 వుంటాయి.

మే 1 నుండి అమలులోకి వస్తే కొత్త టైమ్ టేబుల్ ప్రకారం ఎక్స్‌ప్రెస్ రాకపోకలు ఇలా వుంటాయి. 1-30 గంటలకు బయలు దేరుతుంది. రాత్రి 8—30 గంటలకు చెన్నపట్నం చేరుతుంది.

హైదరాబాద్—కాచిగూడ పాసింజర్ ఇప్పటి ఇక్కడి వారికి ఎలాగు సర్దుకుపోతుంది.

మద్రాస్—న్యూఢిల్లీ టింక్ ఎక్స్‌ప్రెస్ మహబూబాబాద్, మధుర హైదరాబాదు, సికింద్రాబాద్—హుబ్లీ నిజాం—ముజఫర్ జయంతి ఎక్స్ మంగళూరు తోడా, బెంగుళూరు—మద్రాస్ ఎక్స్‌ప్రెస్ చేరుకుంటుంది. బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ రాయలసీమ, రాయచూర్—సికింద్రాబాద్ పసింజర్ మంత్రాలయం, బుగ్గమాదిగిలోనూ ఆగుతాయి.

ఉచితం-సదవకాశం-నేడు మాత్రమే
కనకదుర్గా గార్డెన్ హోటల్ A.C & బార్‌లో
ఏలూరు రోడ్డు, విజయవాడ-2 PH. No 74639
ఈరోజు (26-4-76) ఉ. 9 గంటల నుండి ప్రారంభం
రెండు అర్లమ్ పిల్సనర్ బీర్ కొన్నవారికి
ఒక అర్లమ్ పిల్సనర్ బీర్ ఉచితం.
N.B: ఎయిర్ కండిషన్ బార్‌లోకూడ మామూలు రేట్లే!

మెడికల్ ఎంట్రెన్స్
రెండవబ్యాచ్ 2-5-76 నుండి ప్రారంభమగును
150 మందికి మాత్రమే అవకాశం కలదు
బాలికలకు హాస్టలు చాలా పరిమితముగా కలదు
త్వరపడినవారికి మాత్రమే లభించగలదు
రవి కళాశాల
బ్రాడిపేట — గుంటూరు – 2.
ఫోన్: 20917, 21122, 21545
C. V. N Dhan, M.A.,
డైరెక్టర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"51"

FORM — STUM — Scheme No. 27/76

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలయందలి 315 వ నిబంధన)

క్రింది (1) వ అంశములో తెలుపబడిన ప్రాంతమునకు సంబంధించినట్టియు మరియు రూటుద్వారా నిర్వహింపబడునట్టియు జి.ఒ. ఎం.ఎస్.నెం: 1144, హోమ్, (ట్రాన్సుపోర్టు—V) తేదీ 20, సెప్టెంబరు 1973 గల నోటిఫికేషన్‌ద్వారా ఆమోదింపబడినట్టియు 1973 సెప్టెంబరు: 22 వ తేదీగల ఆంధ్రప్రదేశ్ అసాధారణగజెట్ యొక్క II వ భాగమునందలి 11 మరియు 12 వ పేజీలలో ప్రచురింపబడిన రోడ్డు రవాణా సర్వీసు యొక్క పథకమునకు సవరణలు కావలసియున్నవని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయము కలిగియున్నందుననూ,

పైన తెలుపబడిన ఆమోదింపబడినట్టి పథకమును సవరించుచూ, రోడ్ రవాణా సంస్థ ఒక పథకమును తయారుచేసి, 1939 మోటారుబండ్ల చట్టముయొక్క 68. సి సెక్షను మరియు 68—ఇ సెక్షనుల ప్రకారము ఆమోదింపబడిన పథకములోకూడా సవరింపబడిన పథకము యిందుమూలమున ప్రకటింపబడడమైనది.

	ఆమోదింపబడిన పథకము	సవరింపబడిన పథకము
1. మార్గము (బయలుదేరు స్థలము, గమ్యస్థానము, మార్గము మధ్యయందలి ముఖ్య స్టేషనులు మరియు మార్గము యొక్క దూరముతో)	కర్నూలు నుండి గుత్తి వరకు. వెల్దుర్తి, ద్రోణాచలం మరియు ప్యావళ్లి మీదుగా (96 కిలో మీటర్లు.)	కర్నూలు నుండి తాడిపత్రి వరకు. వెల్దుర్తి, ద్రోణాచలం, ప్యావళ్లి, గుత్తి, యూడకి, మరియు చుక్కలూరు మీదుగా (150 కిలో మీటర్లు).
2. ప్రాంతము (మార్గముల పేర్లు, బయలుదేరు స్థలము, గమ్యస్థానము & మార్గమధ్యమందలి స్టేషనులు మరియు మార్గము యొక్క దూరం)	— —	— —
3. టవుసు సర్వీసా, లేక మఫిషియల్ సర్వీసా లేక రెండూచేరా:	మఫిషియల్ సర్వీస్ (స్టేజిక్యారేజి) సాధారణం	మఫిషియల్ సర్వీస్ (స్టేజిక్యారేజి)
4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిమార్గమునందు నిర్వహింపదలచిన గరిష్ట లేక కనిష్ట బండ్లసంఖ్య	ఈ క్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకు తప్ప ఇతరవ్యక్తులను పూర్తిగా తొలగించి ఒక బస్సులు నడుప ప్రతిపాదింపబడినది.	ప్రతిపాదింపబడిన మార్గము మీద, యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకుతప్ప, స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియు మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజిక్యారేజిపర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియు ఈ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సు నడుప ప్రతిపాదించి యున్నది.
(ఎ) గరిష్ట సంఖ్య:	● ఒక బస్సు	3
(బి) కనిష్ట సంఖ్య:		1
(సి) టైపు	సెలూన్	సెలూన్.
(డి) కెపాసిటీ	51 నుండి 60 సీట్లు కెపాసిటీ.	44 నుండి 60 సీట్లు కెపాసిటీ.
5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా, లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య.	ఈ క్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకుతప్ప యితర వ్యక్తులనుపూర్తిగా తొలగించి 2 పూర్తి ట్రిప్పులు నడుపప్రతిపాదించియున్నది.	ప్రతిపాదింపబడిన మార్గము మీద యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ప్రతిపాదింపబడిన మార్గము మీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి యీ క్రింద తెలుపబడిన పూర్తి ట్రిప్పులు నడుప ప్రతిపాదింపబడినది.
(ఎ) గరిష్ట సంఖ్య:	● 2 పూర్తి ట్రిప్పులు	4
(బి) కనిష్ట సంఖ్య:		1

● ఆమోదింపబడిన పథకమునందు నిర్ణీతసంఖ్యలో బస్సులు మరియు ట్రిప్పులు నడుపుటకు ఏర్పాటు కలదు.

	ఆమోదింపబడిన పథకము	ప్రతిపాదింపబడిన సవరణ
6. సర్వీసుల క్రమ నిర్వహణకు ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులోవుంచబడు బస్సులసంఖ్య.	షెడ్యూలుసర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సులసంఖ్యలో 12½ శాతం, ప్రత్యేక సందర్భములకొరకు రిజర్వు లో వుంచబడును.	యీ ప్రాంతములో షెడ్యూలు సర్వీసులు నడుపుటకు అవసరమైన మొత్తం బస్సుల సంఖ్యలో 12 న్నర శాతము రిజర్వులో వుంచబడును.
7. బండ్లు నిల్పుటకు, మరియు నిర్వహించుటకు, మరమత్తులకు, చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. క్రొత్తగా నిర్మించదలచిన డిపోలయందు బండ్లు నిలుపుటకు, నిర్వహించుటకు,మరమత్తులకు వసతులుపుండగలవు.	ప్రస్తుతమువున్న మరియు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. చే క్రొత్తగా నిర్మించదలచిన డిపోలయందు బండ్లు నిలుపుటకు నిర్వహణకు, మరమత్తులకు వసతులుండగలవు.
8. ప్రయాణీకుల వసతి, సౌకర్యములకు చేయదలచినఏర్పాట్లు:	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్సు స్టేషన్‌లు మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవికాకుండాఅదనముగా ముఖ్యప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్‌లు మరియు రోడ్డుప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవి కాకుండా అదనముగా ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
9. మార్గంలోగల స్టాండులు పోల్టలందు బస్సుల రాకపోకలు తెలియవర్చు టైం టేబులు ప్రదర్శించుటకు చేయదలచిన యేర్పాట్లు.	బస్సుస్టేషనులు నిర్మించబడే ముఖ్యకూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే, టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.	బస్సుస్టేషనులు నిర్మించబడే ముఖ్య కూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.
10. ప్రయాణీకులతోపాటు సరకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?	ప్రయాణీకుల స్వంత లగేజి కాకుండా, వార్తాపత్రికల పార్శిళ్లు, మనుష్యులవెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.	ప్రయాణీకుల స్వంతంగేజి కాకుండా, వార్తాపత్రికలపార్శిళ్లు, మనుష్యులు వెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.
11. రాష్ట్ర రవాణాసంస్థ ఇష్టదలచిన యితర సమాచారము.	— —	— —

స్టేషన్: ముషీరాబాద్,
హైదరాబాద్— 500020.
తేదీ: 9—4—1976.

(సం) అజిత్‌సింగ్,
హోదా: జనరల్ మానేజర్.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య రవాణా సంస్థ).

ఆమోదింపబడిన పథకముయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. ప్రతిపాదింపబడిన లేక ఇదివరకే ప్రకటింపబడిన రూట్లలో 8 కిలోమీటర్లకు మించకుండా దాటిపోవు మఫిషిల్ లేక టవున్ సర్వీసు రూట్ల విషయంలో స్టేజి క్యారేజి పర్మిట్లుపొందియున్నవారు.
2. ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు.
3. శ్రీశైలంనుండి అనంతపూర్ వరకు స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.
4. ప్రకటింపబడిన మార్గము మీద అంతర్‌రాష్ట్ర ప్రయాణీకులను దింపకుండునట్లు, లేక ఎక్కించుకొని పోకుండునట్టి షరతునకు లోబడి ప్రకటింపబడిన మార్గము మీదుగా పోవునట్టి అంతర్ రాష్ట్ర రూట్లు స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.

ప్రతిపాదింపబడిన సవరణయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. ప్రతిపాదింపబడిన రూట్లలో 8కిలోమీటర్లకు మించకుండా దాటిపోవు మఫిషిల్ లేక టవున్ సర్వీసుల రూట్లకు ప్రస్తుతము స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.
2. ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు.
3. ప్రతిపాదింపబడిన మార్గంమీద అంతర్ రాష్ట్ర ప్రయాణీకులను దింపకుండునట్లు, లేక ఎక్కించుకొని పోకుండునట్టి షరతునకు లోబడి ప్రకటింపబడిన మార్గము మీదుగా పోవునట్టి అంతర్ రాష్ట్ర రూట్లు స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.
4. ప్రకటింపబడిన మార్గము మీద అంతర్‌రాష్ట్ర ప్రయాణీకులను దింపకుండునట్టి లేక యెక్కించుకొనిపోవుకుండునట్టి షరతునకు లోబడి ప్రకటింపబడిన మార్గము మీదుగా పోవునట్టి అంతర్‌రాష్ట్ర రూట్లు స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.

స్కీము నెం. 27/76 నకు అనుబంధము

జి ఒ ఎం. ఎస్. నంబర్ 1144 హోం (ట్రాన్సుపోరు-V)
తేదీ: 20, సెప్టెంబర్ 1973 నకు జంటింపబడిన రాకపోకల పట్టిక.
కర్నూలు నుండి గుత్తి వరకు వెల్దుర్తి, ద్రోణాచలం మరియు ప్యావళ్లి మీదుగా.

స్టేజీలు		వేళలు		స్టేజీలు		వేళలు	
కర్నూలు	పోక	06—00	14—00	ప్యావళ్లి	రాక	10—25	17—25
ద్రోణాచలం	రాక	07—15	15—15		పోక	10—30	17—30
	పోక	07—20	15—20	ద్రోణాచలం	రాక	11—10	18—10
ప్యావళ్లి	రాక	08—00	16—00		పోక	11—15	18—15
	పోక	08—05	16—05	కర్నూలు	రాక	12—30	19—30
గుత్తి	రాక	08—30	16—30				
	పోక	10—00	17—00				

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"51"

FORM — STUM — Scheme No. 28/76

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలయందలి 315 వ నిబంధన)

క్రింది (I) వ అంశములో తెలుపబడిన ప్రాంతమునకు సంబంధించినట్టియు మరియు రూటుద్వారా నిర్వహింపబడునట్టియు 1973 సెప్టెంబరు: 3 వ తేదీగల ఆంధ్రప్రదేశ్ అసాధారణ గజెట్ యొక్క II వ భాగమునందలి 40 మరియు 41 పేజీలలో ప్రచురింపబడిన జి.ఒ.ఎం.ఎస్. నెం. 1055 హోమ్ (ట్రాన్సుపోర్టు—V తేదీ 3, సెప్టెంబరు 1973 గల నోటిఫికేషన్ ద్వారా ఆమోదింపబడినట్టియు రోడ్డురవాణా సర్వీసుయొక్క పథకమునకు సవరణలు కావలసివున్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయం కలిగివున్నందుననూ

పైన తెలుపబడినట్టి పథకమును సవరించుచూ, రోడ్ రవాణాసంస్థ ఒక పథకమును తయారుచేసి, 1939 మోటారుబండ్ల చట్టముయొక్క 68 సి. సెక్షను మరియు 68—ఇ సెక్షనుల ప్రకారము ఆమోదింపబడిన పథకములో కూడా సవరింపబడిన పథకము యిందుమూలమున ప్రకటింపబడడమైనది.

	ఆమోదింపబడిన పథకము	ప్రతిపాదింపబడిన సవరణ
1. మార్గము (బయలుదేరు స్థలము, గమ్యస్థానము, మార్గము మధ్యయందలి ముఖ్య స్టేషనులు. మార్గముయొక్క దూరము)	అనంతపూర్ నుండి కర్నూలు వరకు, గుత్తి, ప్యావళ్లి మరియు వెల్దుర్తి మీదుగా (145 కిలో మీటర్లు.)	కర్నూలు నుండి అనంతపూర్ వరకు ద్రోణాచలం మరియు గుత్తి మీదుగా (148 కిలో మీటర్లు.)
2. ప్రాంతము (మార్గముల పేర్లు, గమ్యస్థానము మరియు మార్గమధ్యమందలి స్టేషనులు మరియు మార్గము యొక్క దూరము.)	—	—
3. టవుసు సర్వీసా, లేక మఫిషియల్ సర్వీసా లేక రెండూ చేరా:	మఫిషియల్ సర్వీస్ (స్టేజి క్యారేజి) సాధారణం.	మఫిషియల్ సర్వీస్ (స్టేజి క్యారేజి)
4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గమునందు నిర్వహింపదలచిన గరిష్ట లేక కనిష్ట బండ్ల సంఖ్య	ఈ క్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకుతప్ప ఇతర వ్యక్తులనుపూర్తిగా తొలగించి పది బస్సులు నడుప ప్రతిపాదింపబడినది.	ప్రతిపాదింపబడిన మార్గముమీద, యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకుతప్ప, స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియు మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుప ప్రతిపాదించి యున్నది.
(ఎ) గరిష్ట సంఖ్య	● 10 బస్సులు	30
(బి) కనిష్ట సంఖ్య		10
(సి) టైపు	సెలూన్	సెలూన్
(డి) కెపాసిటీ	51 నుండి 60 సీట్లు కెపాసిటీ.	44 నుండి 60 సీట్లు కెపాసిటీ.
5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా, లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య.	ఈ క్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకుతప్ప యితర వ్యక్తులనుపూర్తిగా తొలగించి 12 పూర్తి ట్రిప్పులు నడుప ప్రతిపాదించియున్నది.	ప్రతిపాదింపబడిన మార్గముమీద యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకుతప్ప స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి యీ క్రింద తెలుపబడిన పూర్తి ట్రిప్పులు నడుప ప్రతిపాదింపబడినది
(ఎ) గరిష్ట సంఖ్య	● 12 పూర్తి ట్రిప్పులు	40
(బి) కనిష్ట సంఖ్య		12

● ఆమోదింపబడిన పథకమునందు నిర్ణీత సంఖ్యలో బస్సులు మరియు ట్రిప్పులు నడుపుటకు ఏర్పాటు కలదు.

	ఆమోదింపబడిన పథకము	ప్రతిపాదింపబడిన సవరణ
6. సర్వీసుల క్రమ నిర్వహణకు ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో వుంచబడు బస్సుల సంఖ్య:	షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం, ప్రత్యేక సందర్భములకొరకు రిజర్వులో వుంచబడును.	యీ ప్రాంతములో షెడ్యూలు సర్వీసులు నడుపుటకు అవసరమైన మొత్తం బస్సుల సంఖ్యలో 12½ శాతము రిజర్వులో వుంచబడును.
7. బండ్లు నిల్పుటకు, మరియు నిర్వహించుటకు, మరమత్తులకు, చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిలుపుటకు, నిర్వహించుటకు, మరమత్తులకు వసతులు వుండగలవు.	ప్రస్తుతమువున్న మరియు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. చే క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిలుపుటకు నిర్వహణకు, మరమత్తులకు వసతులుండగలవు.
8. ప్రయాణీకుల వసతి సౌకర్యములకు చేయదలచిన ఏర్పాట్లు:	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్సు స్టేషన్‌లు మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవికాకుండా అదనముగా ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్‌లు మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవికాకుండా అదనముగా ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
9. మార్గంలోగల స్టాండులు పోల్టలందు బస్సుల రాకపోకలు తెలియవర్చు టైం టేబులు ప్రదర్శించుటకు చేయదలచిన యేర్పాట్లు.	బస్సు స్టేషనులు నిర్మించబడే ముఖ్య కూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.	బస్సు స్టేషనులు నిర్మించబడే ముఖ్య కూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.
10. ప్రయాణీకులతోపాటు సరకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?	ప్రయాణీకుల స్వంత లగేజి కాకుండా, వార్తాపత్రికల పార్శిళ్లు, మనుష్యులు వెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.	ప్రయాణీకుల స్వంత లగేజి కాకుండా, పత్రికల పార్శిళ్లు, మనుష్యులు వెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.
11. రాష్ట్ర రవాణా సంస్థ ఇష్టదలచిన యితర సమాచారము.	—	—

స్టేషన్: ముషీరాబాద్,
హైదరాబాద్—500020.
తేదీ: 9—4—1976.

(సం) అజిత్‌సింగ్,
హోదా: జనరల్ మానేజర్.
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య రవాణా సంస్థ)

ఆమోదింపబడిన పథకముయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. ప్రతిపాదింపబడిన లేక యిదివరకే ప్రకటింపబడినరూట్లలో 8 కిలో మీటర్లకు మించకుండా దాటిపోవు మఫిషిల్ లేక టవున్ సర్వీసు రూట్ల విషయములో స్టేజికారేజి పర్మిట్లు పొందియున్నవారు.
2. ఇతర రాష్ట్ర రవాణాసంస్థలు.
3. శ్రీశైలం నుండి అనంతపూరువరకు స్టేజిక్యారేజిపర్మిట్లు పొందియున్నవారు.
4. ప్రకటింపబడిన మార్గముమీద అంతర్‌రాష్ట్ర ప్రయాణీకులను దింపకుండునట్టి లేక యెక్కించుకొనిపోవుకుండునట్టి షరతునకు లోబడి ప్రకటింపబడిన మార్గముమీదుగా పోవునట్టి అంతర్‌రాష్ట్ర రూట్లు స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.

ప్రతిపాదింపబడిన సవరణయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. ప్రతిపాదింపబడిన రూట్లలో 8 కిలోమీటర్లకుమించకుండా దాటిపోవు మఫిషిల్ లేక టవున్ సర్వీసుల రూట్లకు ప్రస్తుతము స్టేజికారేజి పర్మిట్లు పొందియున్నవారు.
2. ఇతర రాష్ట్ర రవాణాసంస్థలు.
3. ప్రతిపాదింపబడిన మార్గంమీద అంతర్‌రాష్ట్ర ప్రయాణీకులను దింపకుండునట్టి లేక యెక్కించుకొనిపోవుకుండునట్టి షరతునకు లోబడి ప్రకటింపబడిన మార్గముమీదుగా పోవునట్టి అంతర్‌రాష్ట్ర రూట్లు స్టేటికారేజి పర్మిట్లు పొందియున్నవారు.

స్కీము నం. 28/76 నకు అనుబంధము

జి. ఒ. ఎం. ఎస్ నంబర్ 1055 హోం (ట్రాన్సుపోరు-V) తేదీ: 3 సెప్టెంబర్ 1973 నకు జంటింపబడిన రాకపోకల పట్టిక
కర్నూలు — అనంతపూరు., వెల్దుర్తి, దోన్, ప్యావళ్లి, గుత్తి మార్గమునా.

స్టేజీలు:		1	2	3	4	5	6	7	8	9	10	11	12
		గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.	గం. ని.
కర్నూలు.	పోక	04—45	05—30	06—30	07—15	08—00	09—30	10—30	12—00	12—30	14—30	15—15	16—30
దోన్.	రాక	06—15	07—00	07—50	08—45	09—30	10—20	12—00	13—20	15—00	16—00	16—35	18—00
	పోక	06—25	07—10	08—00	08—55	09—40	10—30	12—10	13—30	15—10	16—10	16—45	18—10
గుత్తి.	రాక	07—35	08—20	09—00	10—05	10—50	11—30	13—20	14—30	16—20	17—25	17—45	19—20
	పోక	07—45	08—30	09—10	10—10	11—00	11—40	13—30	14—40	16—30	17—30	17—55	19—30
అనంతపూరు	రాక	09—15	10—00	10—30	11—45	12—30	13—00	15—00	16—00	18—00	19—00	19—15	21—00
	పోక	10—00	11—00	12—00	13—00	14—00	15—00	16—00	17—00	06—00	07—00	08—00	09—00
గుత్తి.	రాక	11—20	12—30	13—30	14—20	15—30	16—30	17—30	18—30	06—30	08—30	09—20	10—30
	పోక	11—30	12—40	13—40	14—30	15—40	16—40	17—40	18—40	06—40	08—40	09—30	10—40
దోన్.	రాక	12—30	13—50	14—50	12—30	17—50	18—50	18—50	19—50	07—50	09—50	10—30	11—50
	పోక	12—40	14—00	15—00	15—40	17—00	18—00	19—00	20—00	08—00	10—00	10—40	12—00
కర్నూలు.	రాక	14—00	15—30	16—30	17—00	18—30	19—30	20—30	21—30	09—30	11—30	12—00	13—30

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, హైదరాబాదు
A. S. No. 6/1973 against
O. S. No. 176/1969
(II వ అడిషనల్ జడ్జి—విజయవాడ)
టి. సత్యనారాయణ వగైరా— అపెలెంట్సు
vs టి. అంకయ్య వగైరా — రెస్పాండెంట్సు.

శ్రీ తాడికొండ కాశి విశ్వనాథరావు, తండ్రి పేరు టి. కోటయ్య, హిందు, వయస్సు 32 సం.లు. వ్యాపారము పటుమటు, విజయవాడలో. డి. ఎం. సి. — రెస్పాండెంటు:—

ఈ తేదీనుండి 30 రోజులలోపుగా సైలన్సీలులో హాజరుకానిచో మీ పరోక్షములోనే విచారణ చేయబడును.

(దస్తరుపు ప్రకారము).
26.4.76. యస్.సి.వి. రామానుజాచారి,
హైదరాబాదు. అపెలెంటు కౌన్సిలు.

వరంగల్లుజిల్లా ఆర్థిక కార్యక్రమం సమీక్షా సమావేశం

వరంగల్లు, ఏప్రిల్ 26 : జిల్లాస్థాయి సమీక్షాసంఘం ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలును సమీక్షించింది.

సమావేశానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. శేషాద్రి అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీఎస్. బి.గిరి, శాసనసభ్యులిద్దరు శ్రీ వెంకటరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ సంతోష్ చక్రవర్తి, రెవిన్యూ అధికారులు టి. గోపాలరావు, ప్రాజెక్టు అధికారులు శ్రీ పి. రంగారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

ప్రకాశమైన బిల్ సిరా
కయారిలాల్ ఇండస్ట్రియల్ రిసెర్చికార్పొరేషన్
మదరాసు-600 04
బంగళూరు-560 003
ADWAVE/IRC/373 TEL

"కోప్ ఫ్యాబ్రిక్స్"
చేనేత వస్త్రాల అమ్మకంపై
10% ప్రత్యేక తగ్గింపు
ది. 26-4-76 నుండి 11-5-76 వరకు
(పెంపురోజులు మినహా)
"కోప్ ఫ్యాబ్రిక్స్"
నాణ్యతకు, పక్కా రంగులకు, సరసమైన ధరలకు
"కోప్ ఫ్యాబ్రిక్స్"
వస్త్ర విక్రయశాలకు దయచేసి విరివిగా కోఫ్యాబ్రిక్స్‌ను కొనండి!
(సం) జి. సూర్యం, బిజినెస్ మేనేజరు.
ఆంధ్ర చేనేతసహకారసంఘం లిమిటెడ్, విజయవాడ-3

హోమియోపతి
హోమియోపతివైద్యవిధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు:— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, (సెకండ్‌ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు — 600002.

మిషనరీ
అన్ని రకములైన మరియు సైజులలో వర్క్‌షాపు, ప్రింటింగ్ ప్రెస్, సామిల్లులయంత్రములు లభించును. వెంటనే సరఫరా ఇవ్వబడును. వాయిదాల కొనుగోలు పద్ధతి కూడ గలదు. MODI, 28/E. Post Office Street, Madras - 1.

కావలెను
"మంచిఅనుభవముగలరేడియోమెకానిక్‌వెంటనే కావలెను. కావలసిన జీతము, అనుభవంతెలుపుతూ దరఖాస్తు చేయండి. శ్రీ రమణరేడియోకార్నర్, లక్ష్మీ టాకీస్‌పక్కన, నెత్తిపర్లి, గుంటూరు జిల్లా

వీలునామా నోటీసు
(Will Case No. 1 of 1976)

కృష్ణా జిల్లా పెదిర సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, మాటూరుపేట గ్రామ నివాసస్తురాలు మాటూరు వారాయణరావుగారి భార్య శ్రీమతి మాటూరు సుభద్రమ్మ తదనంతరం మాటూరులో గల సర్వే నెం. 203/ఆలోగల యు. (1.05) కుంటలు భూమి మరియు తను నివసించు చున్న గ్రామ పంచాయితీ నెం. 4-12 లోగల పెంకుటింటిలో దక్షిణపు భాగము వగము వాటాయిల్లన్నూ, ఆ యింటికి దక్షిణమునగా ఆనుకొనియున్న స్థలమున్నూ యింటి వెనుక దొడ్డిలో సగము దక్షిణ భాగము స్థలమున్నూ తన పెద్ద కుమారుడు అయిన మాటూరు రాం అప్పారావునకు (2) సర్వే నెం. 203/ఆలో (1-05) కుంటలు, భూమి తన రెండవ కుమారుడు అయిన మాటూరు నాగభూషణరావునకు (3) సర్వే నెం. 701 లో యు (1-16) ఎల్లం మరియు సదరు గ్రామములో తను నివసించు చున్న గ్రామ పంచాయితి నెం. 4-12లో గల ఉత్తర సగ భాగం మరియు సభరు లాంబడికి వెనుక భాగములోవున్న దొడ్డిలో సగం ఉత్తరపు వాటా స్థలము తన మూడవ కుమారుడు అయిన మాటూరు వెంకటేశ్వరరావునకు (4) స. నెం. 721 లో యు (1-00) తనకుమార్తె అయిన మంచికంటి సత్యవత్మమ్మ గారికి (5) సర్వే నెం. 721 లో (2-10) కుంటలు భూమి తన మూడవ కోడలు అయిన మాటూరు వెంకటేశ్వరరావుగారి భార్య పద్మావతమ్మ గారికి (6) సర్వే నెం. 721లో యు (0-10) కుంటలు భూమి పురోహితుడు అయిన వేమవరపు రాధయ్యగారికి తన తదనంతరం స్వాధీన పర్చుకొని సంపూర్ణ హక్కులతో అనుభవించునిమిత్తం తేది 8-10-1975 న ఒక వీలునామాను వ్రాయించిన్చు, సదరు వీలునామా రిజిష్టరు చేయించకుండా తేది 11-12-1975 న మా టూరు పేట గ్రామములో చనిపోయినదని చెప్పుచూ సదరు వీలునామాను 17-4-1976 న శ్రీ మాటూరు వెంకటేశ్వరరావు వీలునామా విచారణ జరిపి రిజిష్టరు చేయించవలసిందిగా ఈ కార్యాలయములో దాఖలు చేసినారు. "ఇండియన్ రిజిస్ట్రేషన్ ఆక్టు 41 (2) నిబంధన ప్రకారం సదరు వీలునామా ఉత్పత్తిని గురించి ఈ కార్యాలయములో తేది 20-5-1976 వ గల 10.30 గంటలకు విచారణ ప్రారంభమగును. వీలునామా ఆర్జేపించు కక్షిదారులు స్వయముగాగాని, లేక అధికారము పొందిన వకీల్ ద్వారాగాని వాయిదా లేది నాటికి హాజరులయి, తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్టి కక్షిదారులు వాయిదా లేదికి వారం లోపలు ముందుగా హాజరు అయిసాక్ష్యములనుసమర్పించుకొనవచ్చును.

టి. హరిహర శర్మ, సబ్ రిజిస్ట్రారు.
మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు కార్యాలయము
మచిలీపట్నం, తేది 17-4-1976

సామర్లకోట మునిసిపాలిటి
రెండవ నోటీసు

1976-77సంవత్సరమునకు ఈ దిగువ వస్తువులు సరఫరా చేయుటకుతగ దిగువ అధికారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని తే. 5-5-76ది సాయంత్రం గం.4.00 వరకు సీలువేసిన కెండర్లు కోరబడుచున్నవి. ధరావత్తు లోబడు రూపములో మున్సిపల్ ఆఫీసులో చెల్లించవ

బోదవ్యాధినిరోధం ఇంకా సమస్యే: కార్యబృందం భావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 : బోద వ్యాధి భారత్‌లో ఇంకా సమస్యగానే మిగిలి పోయింది. ఈ వ్యాధి 136 మిలియన్ల ప్రజలకు సోకే ప్రమాదంగా ఉండగా కేవలం 16 మిలియన్ల మందికే దీనినుంచి రక్షణ కల్పించడమైంది. ఆరోగ్య, కుటుంబ నియంత్రణ కేంద్ర మండలుల సమిష్టి సమావేశం ఇటీవల ఏర్పాటు చేసిన కార్య బృందం ఈ సమస్యను పరిశీలించింది.

ఈ కార్యబృందం నారు మలేరియా, క్షయ, తదితర అంటు వ్యాధుల విషయం కూడా పరిశీలించి ఎన్నో సిఫార్సులు చేశారు. వీటిని ఈ సమిష్టి సమావేశం తీర్మానాలలో పొందుపరచడం జరిగింది.

దేశంలో బోదవ్యాధి ఎంతగా వ్యాపించి ఉందో సర్వే బృందాలను నియమించి, వ్యాధిని అదుపుచేసే ప్రయోగాత్మక ప్రాజక్టు కదానిని చేపట్టాలన్న విషయం తగిన సిఫార్సులలో ఒకటి.

బోద వ్యాధి విస్తృతంగా వ్యాపించి ఉన్న రాష్ట్రాలలోని పట్టణాలలో భూగర్భ మురికినీటి పారుదల పథకాలను ప్రాధాన్య క్రమంలో అమలు జరుపాలని ఈ సమావేశం కోరింది.

క్షయ వ్యాధికి సంబంధించి నంతమటుకు, క్షయ నిరోధ కార్యక్రమాన్ని జిల్లా టి. బి. అధికారులు, ఆరోగ్యాధికారులు కలిసి సమిష్టిగా అమలు జరిపేట్లు రాష్ట్రప్రభుత్వాలు చూడాలని ఈ సమావేశం అభిప్రాయ పడింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్థానిక వైద్యాలయాలు, ఇతర ఆరోగ్య సంస్థ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిన్నది.

టి. బి. రోగులకు వారి స్వగృహంలో చికిత్స చేయడం, గ్రామీణ ప్రాంతాలలో బి. సి. జి. టీకాలు వేయడం గట్టిగా అమలు జరిగేట్లు చూడాల్సిన అవసరతను వారు నొక్కి చెప్పారు. చిన్న తరహా సిన్సు—లేదా ఫిలిం చుట్టలు తేలికగా లభించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది.

గోవిందరాజన్ కేసు విచారణ

హైదరాబాదు, ఏప్రిల్ 26 : మాజీ బిల్లా కలెక్టరు శ్రీ గోవిందరాజన్‌పై అవినీతి ఆరోపణల విచారణ తిరిగి ఈనెల 19 నుంచి నాలుగు రోజుల పాటు ప్రత్యేక న్యాయస్థానం జరిగింది. న్యాయమూర్తిగా శ్రీ ఎన్. డి. పట్నాయక్ వ్యవహరిస్తున్నారు.

అదాయాన్ని మించిన రెక్కలో ఆస్తిపాస్తులు కలిగి వున్నాడని, నిబంధనలకు మానుల వద్ద కానుకలు స్వీకరించి వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ వుండేవాడని ఈయనపై ఆరోపణలు వచ్చాయి.

ఈ నాలుగు రోజుల విచారణలో 17 మంది సాక్షులను విచారించారు. వారిలో భారత ప్రభుత్వ పరిశీలకులు— పౌరవిమానయాన శాఖలో డైరెక్టరుగా వున్న శ్రీ ఎస్. ఎన్. ఆచంట, భీమవరం ధాన్యం నిల్వ యజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. సత్యనారాయణ, మాజీ కలెక్టరు శ్రీ జి. వెంకటరెడ్డి వున్నారు.

న్యాయసంహాదారు, పబ్లిక్ ప్రాసిక్యూటరు అయిన శ్రీ ఎం. వి. శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ నిర్వహిస్తున్నారు. (ఎ.ఎన్.ఎస్.)

మరణము

పొట్టి సుబ్రహ్మణ్యంగారు

ఎరువుల వ్యాపారము

మంగళగిరి.

మమ్ములను 21-4-76న దుఃఖసాగరములో ముంచి భగవంతునిలో లీనమైనారు.

ఇట్లు

సతీమణి : నాగరత్నమ్మ

కుమారులు: ఈశ్వరచంద్ విద్యాసాగర్, పినకాల గుప్త, మాధవరావు, శివకుమార్.

కుమార్తెలు: కొల్లిపర భారతీదేవి, మాటూరి సుభాత్మ.

జననం : 22-11-1911.
మరణం : 21-4-1976.

శ్రీ దుర్గా దర్బార్ బత్తి

బహుమతి స్కీము డ్రా

తి. 25-4-76 ఆదివారం ఉ. 11 గంటలకు మా కంపెనీ ఆవరణలో చార్టర్డ్ ఎకవుంటెంట్ శ్రీ గంధి శ్రీహరిరావుగారిచే తీయబడిన డ్రాలో క్రింది నంబర్లు గెలుపొందినవని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

మొదటి బహుమతి: సువేగా మోపెడ్...01655.

రెండవ బహుమతి: హీరో సైకిలు (4 ప్రయిజులు) 01125, 01388, 01293, 02032.

మూడవ బహుమతి: ఫోల్డింగ్ కుర్చీలు (10 ప్రయిజులు) 00550, 06018, 02047, 01616, 01286, 00122, 06460, 00552, 01430, 00851.

శ్రీ దుర్గా ఇండస్ట్రీస్, రామచంద్రరావుపేట, ఏలూరు-2.

కెనారా బ్యాంక్ వారి

శ్రీకాకుళంజిల్లాలో మొట్టమొదటి బ్రాంచి—ఆంధ్రప్రదేశ్‌లో 48వ బ్రాంచి భారత దేశంలో 918వ బ్రాంచి

25 మార్చి 1976 గురువారం

నాడు ఈ క్రింది ప్రదేశంలో ప్రారంభించబడింది.

మెయిన్‌బజారు, శ్రీ వెంకటేశ్వరకళామందిర్ ప్రక్కన, 1వ అంతస్తు,

పార్వతీపురం - 532501,

శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మేనేజర్: శ్రీ జి. లక్ష్మీనారాయణ.

కెనరాబ్యాంకు కల్పిస్తున్న మరియొక ప్రయోజనం— ప్రత్యేకంగా సామాన్యుల కోసం

ఎన్నటికీ అంతములేని నెలసరి ఆదాయము-ఇప్పుడు ద్విగుణీకృతమైన హామీతో

ఎల్.ఐ.సి. మరియు కెనరా బ్యాంకు జతగా గూడి ఇప్పుడు మా సాటిలేని నిరంతర డిపాజిటు స్కీము అదనపు కర్చు లేకనే మీకు లైఫ్ ఇన్సూరెన్సు రక్షణను గూడా కల్పిస్తుంది.

కెనరా బ్యాంక్

హెడ్ ఆఫీసు: బెంగుళూరు 560 002.

సేవ కొరకు వికాసం—వికాసము కొరకు సేవా తత్పరత.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"51"

FORM — STUM — Scheme No. 3/76

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలయందలి 315 వ నిబంధన)

ఈక్రింది (1)వ అంబటములో తెలుపబడిన ప్రాంతమునకు సంబంధించినట్టియు మరియు రూటుద్వారా నిర్వహింపబడునట్టియు జి.ఒ. ఎం.ఎస్.నెం: 1194, హోమ్, (ట్రాన్సుపోర్టు—V) తేదీ 21, సెప్టెంబరు 1973 గల నోటిఫికేషన్‌ద్వారా అమోదింపబడినట్టియు 1973 సెప్టెంబరు 22 వ తేదీగల ఆంధ్రప్రదేశ్ అసాధారణగజిట్ యొక్క II వ భాగమునందలి 75 మరియు 76 వ పేజీలలో ప్రచురింపబడిన రోడ్డురవాణా సర్వీసుయొక్క పథకమునకు సవరణలు కావలసియున్నవని రాష్ట్రరవాణా సంస్థ అభిప్రాయము కలిగియున్నందునను.

పైన తెలుపబడిన అమోదింపబడినట్టి పథకమును సవరించుచూ, రోడ్ రవాణాసంస్థ ఒక పథకమును తయారుచేసి, 1939 మోటారుబండ్ల చట్టముయొక్క 68. సి సెక్షను మరియు 68—ఇ సెక్షనుల ప్రకారము ఆమోదింపబడిన పథకముతోకూడా సవరింపబడిన పథకము యిందుమూలమున ప్రకటింపబడడమైనది.

	అమోదింపబడిన పథకము	సవరింపబడిన పథకము
1. మార్గము (బయలుదేరు స్థలము, గమ్యస్థానము, మార్గము మధ్యయందలి ముఖ్య స్టేషనులు మరియు మార్గము యొక్క దూరముతో)	కడప నుండి అహోబిలం వరకు మైదుకూరు, వాగలమర్రి మరియు ఆళ్లగడ్డ మీదుగా (107 కిలో మీటర్లు)	కడపనుండి ఆళ్లగడ్డవరకు మైదుకూరు మరియు వాగలమర్రి మీదుగా (88 కిలో మీటర్లు).
2. ప్రాంతము (మార్గముల పేర్లు, బయలుదేరు స్థలము, గమ్యస్థానము & మార్గమధ్యమందలి స్టేషనులు మరియు మార్గము యొక్క దూరం)	— —	— —
3. టవునుసర్వీసా, లేక మఫిషియల్ సర్వీసా లేక రెండూచేరా:	మఫిషియల్‌సర్వీస్ (స్టేజిక్యారేజి) సాధారణం	మఫిషియల్‌సర్వీస్ (స్టేజిక్యారేజి)
4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిమార్గమునందు నిర్వహింపదలచిన గరిష్ట లేక కనిష్ట బండ్లసంఖ్య	ఈక్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకు తప్ప ఇతరవ్యక్తులను పూర్తిగా తొలగించి 2 బస్సులు నడుప ప్రతిపాదింపబడినది.	ప్రతిపాదింపబడిన మార్గముమీద, యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకుతప్ప, స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియు మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజిక్యారేజిపర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించియు ఈ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుప ప్రతిపాదించి యున్నది.
(ఎ) గరిష్ఠ సంఖ్య:	● 2 బస్సులు	4
(బి) కనిష్ఠ సంఖ్య:		1
(సి) టైపు	సెలూన్	సెలూన్.
(డి) కెపాసిటీ	51 నుండి 60 సీట్ల కెపాసిటీ.	44 నుండి 60 సీట్ల కెపాసిటీ.
5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా, లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్కమార్గంలోనిర్వహించదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య.	ఈ క్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకుతప్ప యితర వ్యక్తులనుపూర్తిగా తొలగించి 2 పూర్తి ట్రిప్పులు నడుపప్రతిపాదించియున్నది.	ప్రతిపాదింపబడిన మార్గముమీద యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ప్రతిపాదింపబడిన మార్గము మీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి యీ క్రింద తెలుపబడిన పూర్తి ట్రిప్పులు నడుప ప్రతిపాదింపబడినది.
(ఎ) గరిష్ఠ సంఖ్య:	● 2 పూర్తి ట్రిప్పులు	8
(బి) కనిష్ఠ సంఖ్య:		2

● ఆమోదింపబడిన పథకమునందు నిర్ణీతసంఖ్యలో బస్సులు మరియు ట్రిప్పులు నడుపుటకు ఏర్పాటు కలదు.

	అమోదింపబడిన పథకము	ప్రతిపాదింపబడిన సవరణ
6. సర్వీసుల సక్రమ నిర్వహణకు ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులోవుంచబడు బస్సులసంఖ్య.	షెడ్యూలుసర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సులసంఖ్యలో 12½ శాతం, ప్రత్యేక సందర్భములకొరకు రిజర్వు లో వుంచబడును.	యీ ప్రాంతములో షెడ్యూలు సర్వీసులు నడుపుటకు అవసరమైన మొత్తం బస్సుల సంఖ్యలో 12 న్నర శాతము రిజర్వులో వుంచబడును.
7. బండ్లు నిల్పుటకు, మరియునిర్వహించుటకు, మరామత్తులకు చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. క్రొత్తగా నిర్మించదలచిన డిపోలయందు బండ్లు నిలుపుటకు, నిర్వహించుటకు,మరామత్తులకు వసతులువుండగలవు.	ప్రస్తుతమువున్న మరియు ఏ పి ఎస్. ఆర్. టి. సి. చే క్రొత్తగా నిర్మిం చదలచిన డిపోలయందు బండ్లు నిలుపుటకు నిర్వహణకు, మరామత్తులకు వసతులుండగలవు.
8. ప్రయాణీకుల వసతి, సౌకర్యములకు చేయదలచినఏర్పాట్లు:	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్సు స్టేషన్‌లు మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవికాకుండా అదనముగా ముఖ్యప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్‌లు మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవికాకుండా అదనముగా ముఖ్యప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
9. మార్గంలోగల స్టాండులు హాల్టులందు బస్సుల రాకపోకలు తెలియపర్చు టైం టేబులు ప్రదర్శించుటకు చేయదలచిన యేర్పాట్లు.	బస్సుస్టేషనులు నిర్మించబడే ముఖ్యకూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.	బస్సుస్టేషనులు నిర్మించబడే ముఖ్యకూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.
10. ప్రయాణీకులతోపాటు సరకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?	ప్రయాణీకుల స్వంత లగేజి కాకుండా, వార్తాపత్రికల పార్శిళ్లు, మనుష్యులవెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.	ప్రయాణీకుల స్వంతలగేజి కాకుండా, వార్తాపత్రికలపార్శిళ్లు, మనుష్యులు వెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.
11. రాష్ట్ర రవాణాసంస్థ ఇవ్వదలచిన యితర సమాచారము.	— —	— —

(సం) అజిత్‌సింగ్,
హోదా: జనరల్ మానేజర్.
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య రవాణా సంస్థ).

స్టేషన్: ముషీరాబాద్,
హైదరాబాద్— 500020.
తేది: 9—4—1976.

అమోదింపబడిన పథకముయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. యీ మార్గముమీద కొంతభాగమునకు మాత్రము స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారికిమాత్రం.
2. ఇతర రాష్ట్ర రవాణాసంస్థలు.

ప్రతిపాదింపబడిన సవరణయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. ప్రతిపాదింపబడిన మార్గముమీద కొంతభాగమునకు మాత్రము ప్రస్తుతము స్టేజిక్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.
2. ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు.

స్కీము నెం. 3/76 నకు అనుబంధము

జి. ఒ. ఎం. ఎస్. నంబర్ 1194 హోం (ట్రాన్సుపోర్టు—V)

తేది: 21, సెప్టెంబర్ 1973 నకు జంటింపబడిన రాకపోకల పట్టిక.

కడపనుండి అహోబిలంవరకు

మైదుకూరు, వాగలమర్రి, ఆళ్లగడ్డ మార్గము మీదుగా

స్టేజీలు		వేళలు		స్టేజీలు		వేళలు	
కడప	పోక	8—10	15—45	అహోబిలము	పోక	10—30	13—00
మైదుకూరు	రాక	9—40	16—50	ఆళ్లగడ్డ	రాక	11—20	13—40
	పోక	9—50	17—05		పోక	11—35	13—50
వాగలమర్రి	రాక	10—55	17—55	వాగలమర్రి	రాక	12—10	14—30
	పోక	11—00	18—05		పోక	12—20	14—35
ఆళ్లగడ్డ	రాక	11—40	18—45	మైదుకూరు	రాక	13—10	15—40
	పోక	11—45	19—00		పోక	13—25	15—45
అహోబిలం	రాక	12—30	19—45	కడప	రాక	14—30	16—45

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"51"

FORM — STUM — Scheme No. 5/76

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలయందలి 315 వ నిబంధన)

ఈక్రింది (1)వ అంబటములో తెలుపబడిన ప్రాంతమునకు సంబంధించినట్టియు మరియు రూటుద్వారా నిర్వహింపబడునట్టియు 1973 సెప్టెంబరు 3 వ తేదీగల ఆంధ్రప్రదేశ్ అసాధారణ గజిట్ యొక్క 2 వ భాగమునందలి 31 మరియు 32 పేజీలలో ప్రచురింపబడిన జి.ఒ.ఎం.ఎస్. నెం. 1050 హోమ్ (ట్రాన్సుపోర్టు—V) తేదీ 3, సెప్టెంబరు 1973 గల నోటిఫికేషన్ ద్వారా అమోదింపబడినట్టియు రోడ్డురవాణా సర్వీసుయొక్క పథకమునకు సవరణలు కావలసివున్నదని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయం కలిగివున్నందునను

పైన తెలుపబడినట్టి పథకమును సవరించుచూ, రోడ్ రవాణాసంస్థ ఒక పథకమును తయారుచేసి, 1939 మోటారుబండ్ల చట్టముయొక్క 68 ఇ. సెక్షను మరియు 68—సి సెక్షనుల ప్రకారము అమోదింపబడిన పథకముతో కూడా సవరింపబడిన పథకము యిందుమూలమున ప్రకటింపబడడమైనది.

	అమోదింపబడిన పథకము	సవరింపబడిన పథకము
1. మార్గము (బయలుదేరు స్థలము, గమ్యస్థానము, మార్గము మధ్యయందలి ముఖ్య స్టేషనులు. మార్గముయొక్క దూరము)	అనంతపూర్ నుండి కడప. బత్తలపల్లి, ముదిగుబ్బ, కదిరి, పులివెందల మరియు వేంపల్లి మీదుగా (210 కి.మీ.)	కడప నుండి అనంతపూర్ వేంపల్లి, పులివెందల, కదిరి, ముదిగుబ్బ మరియు బత్తలపల్లి (210 కి.మీ. లు)
2. ప్రాంతము (మార్గముల పేర్లు, గమ్యస్థానము మరియు మార్గమధ్యమందలి స్టేషనులు మరియు మార్గము యొక్క దూరము.)	— —	— —
3. టవునుసర్వీసా, లేక మఫిషియల్ సర్వీసా లేక రెండూ చేరా:	మఫిషియల్ సర్వీస్ (స్టేజి క్యారేజి) సాధారణం.	మఫిషియల్ సర్వీస్ (స్టేజి క్యారేజి)
4 ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి మార్గమునందు నిర్వహింపదలచిన గరిష్ఠ లేక కనిష్ఠ బండ్ల సంఖ్య	ఈక్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకుతప్ప ఇతర వ్యక్తులను పూర్తిగా తొలగించి 2 బస్సులు నడుప ప్రతిపాదింపబడినది.	ప్రతిపాదింపబడిన మార్గముమీద, యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకుతప్ప, ఇతర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించియు మరియు ప్రతిపాదింపబడిన మార్గముమీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి యీ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుప ప్రతిపాదించి యున్నది.
(ఎ) గరిష్ఠ సంఖ్య	● 2 బస్సులు	5
(బి) కనిష్ఠ సంఖ్య		2
(సి) టైపు	సెలూన్	సెలూన్
(డి) కెపాసిటీ	51 నుండి 60 సీట్ల కెపాసిటీ.	44 నుండి 60 సీట్ల కెపాసిటీ.
5. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా, లేక యితర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య.	ఈక్రింద తెలిపిన గమనికయందు వివరించిన మేరకుతప్ప యితర వ్యక్తులనుపూర్తిగా తొలగించి 2 పూర్తి ట్రిప్పులు నడుప ప్రతిపాదించియున్నది.	ప్రతిపాదింపబడిన మార్గముమీద యీ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న యితర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ప్రతిపాదింపబడిన మార్గము మీద పూర్తిగా దాటిపోవునట్టి మార్గములమీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారిని పూర్తిగా మినహాయించి యీ క్రింద తెలుపబడిన పూర్తి ట్రిప్పులు నడుప ప్రతిపాదింపబడినది.
(ఎ) గరిష్ఠ సంఖ్య	● 2 పూర్తి ట్రిప్పులు	5
(బి) కనిష్ఠ సంఖ్య		2

● ఆమోదింపబడిన పథకమునందు నిర్ణీత సంఖ్యలో బస్సులు మరియు ట్రిప్పులు నడుపుటకు ఏర్పాటు కలదు.

	అమోదింపబడిన పథకము	ప్రతిపాదింపబడిన సవరణ
6. సర్వీసుల సక్రమ నిర్వహణకు ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో వుంచబడు బస్సుల సంఖ్య:	షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తము బస్సుల సంఖ్యలో 12½ శాతం, ప్రత్యేక సందర్భముల కొరకు రిజర్వులో వుంచబడును.	యీ ప్రాంతములో షెడ్యూలు సర్వీసులు నడుపుటకు అవసరమైనమొత్తం బస్సుల సంఖ్యలో 12న్నర శాతము రిజర్వులో వుంచబడును.
7. బండ్లు నిల్పుటకు, మరియు నిర్వహించుటకు, మరామత్తులకు, చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతంవున్న మరియు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిలుపుటకు, నిర్వహించుటకు, మరామత్తులకు వసతులు వుండగలవు.	ప్రస్తుతమువున్న మరియు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. చే క్రొత్తగా నిర్మించే డిపోలయందు బండ్లు నిలుపుటకు నిర్వహణకు, మరామత్తులకు వసతులుండగలవు.
8. ప్రయాణీకుల వసతి సౌకర్యములకు చేయదలచిన ఏర్పాట్లు:	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్సు స్టేషన్‌లు మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవికాకుండా అదనముగా ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.	ముఖ్యమైన కూడలి ప్రాంతములలో బస్ స్టేషన్‌లు మరియు రోడ్డు ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. ఇవికాకుండా అదనముగా ముఖ్య ప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును..
9. మార్గంలోగల స్టాండులు హాల్టులందు బస్సుల రాకపోకలు తెలియపర్చు టైం టేబులు ప్రదర్శించుటకు చేయదలచిన యేర్పాట్లు.	బస్సు స్టేషనులు నిర్మించబడే ముఖ్యకూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.	బస్సు స్టేషనులు నిర్మించబడే ముఖ్యకూడలి ప్రాంతములలో బస్సుల రాకపోకలు తెలిపే టైం టేబులు బోర్డులు ప్రదర్శింపబడును.
10. ప్రయాణీకులతోపాటు సరకులను కూడా తీసికొనిపోవుటకు అనుమతించెదరా?	ప్రయాణీకుల స్వంత లగేజి కాకుండా, వార్తాపత్రికల పార్శిళ్లు, మనుష్యులు వెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.	ప్రయాణీకుల స్వంత లగేజి కాకుండా, పత్రికల పార్శిళ్లు, మనుష్యులు వెంటరాని పార్శిళ్లు, పోస్టులు సంచులు కూడా అనుమతింపబడును.
11. రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన యితర సమాచారము.	— —	— —

(సం) అజిత్‌సింగ్,
హోదా: జనరల్ మానేజర్.
ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య రవాణా సంస్థ)

స్టేషన్: ముషీరాబాద్, హైదరాబాద్—500020.
తేది: 9—4—1976.

అమోదింపబడిన పథకముయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. ఈ మార్గముమీద కొంత భాగమునకు మాత్రము స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారికి మాత్రం.
2. ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు.

ప్రతిపాదింపబడిన సవరణయొక్క గమనిక

ఈ పథకము వర్తింపబడనిది.

1. ప్రతిపాదింపబడిన మార్గముమీద కొంత భాగము మాత్రము ప్రస్తుతము స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్నవారు.
2. ఇతర రాష్ట్ర రవాణా సంస్థలు.

స్కీము నం. 5/76 నకు అనుబంధము

జి. ఒ. ఎం. ఎస్ నంబర్ 1050 హోం (ట్రాన్సుపోర్టు-V)

తేది: 3 సెప్టెంబర్ 1973 నకు జంటింపబడిన రాకపోకల పట్టిక

అనంతపూర్—కడప, బత్తలపల్లి మరియు కదిరి మీదుగా

స్టేజీలు		వేళలు		స్టేజీలు		వేళలు	
అనంతపూర్	పోక	08—20	14—30	వేంపల్లి	రాక	16—20	08—15
ముదిగుబ్బ	రాక	10—00	16—00		పోక	16—25	08—15
	పోక	10—05	16—05	పులివెందల	రాక	17—15	09—00
కదిరి	రాక	10—50	16—50		పోక	17—25	09—25
	పోక	10—00	17—00	కదిరి	రాక	18—40	10—20
పులివెందల	రాక	12—15	18—15		పోక	18—50	10—30
	పోక	12—25	18—20	ముదిగుబ్బ	రాక	19—35	11—15
వేంపల్లి	రాక	13—15	19—05		పోక	18—45	11—20
	పోక	13—20	19—10	అనంతపూర్	రాక	21—20	13—00
కడప	రాక	14—35	20—15				
	పోక	15—00	07—10				

గంటల పంచాంగం

శ్రీనలనామ సం. చైత్ర బహుళ త్రయోదశి 1976 వ సం. ఏప్రిల్ 27 మంగళవారం బహుళ త్రయోదశి వ. 10.41 రేపటి (పూర్తి వర్జ్యం సా. 6.24 ల 8.13 కు.

1976 ఏ సం. ఏప్రిల్ 28 బుధవారం బహుళ చతుర్దశి వ. 1.18 రేపటి వ. 7.58, వర్జ్యం లేదు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన
వరవర యప్రియమును తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ నలనామ సం. చైత్ర బహుళ త్రయోదశి మంగళవారం

పరీక్షల తరువాత పరీక్షలు

బి. ఏ, బి ఎస్.సి., బి.కామ్ కోర్సులలో చేరేవారికి ప్రవేశపరీక్షలు పెట్టటానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తీర్మానించినట్లు తెలుస్తోంది. పరీక్షలలో అక్రమ పద్ధతులని అనుసరించినవారిని "వడపోత" పోసి లేసి వేసేందుకు కొన్ని ప్రయివేటు కాలేజీలు ఇంతకి ముందే ఇటువంటి పద్ధతిని అనుసరించడం మొదలు పెట్టాయి. ఒక విధంగా చూసినట్లయితే ఈ పద్ధతి విశ్వవిద్యాలయాల ఇతర పరీక్షల విలువని గుర్తించని పద్ధతే అనవచ్చు. పరీక్షల నిర్వహణలో విన్నో లోపాలు క్రమంగా ఏర్పడుతూ వచ్చాయి. కాపీలు కొట్టి ఉత్తీర్ణులు కావటం విద్యార్థి లోకంలో ఒకప్పుడు బాగా అలవాటు అయి సోయి నదన్న ఆరోపణ తరుచు వినిపించేది. ఇటీవల కొంతకాలం కింద కాపీల దురాచారాన్ని నిర్మూలించటానికి గట్టి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. ఇవి పెద్ద ఊళ్ళలో బాగా పనిచేసినప్పటికీ చిన్న ఊళ్ళలో అంతగా నెగ్గలేదని కొందరి అభిప్రాయం. అధికారులు ఎంతో కాలంగా సాగిన ఇంటర్మీడియెట్ కోర్సుని రద్దుచేసి పి. యు. సి.ని ప్రవేశపెట్టినప్పుడు విద్యావిధానంలో అవాంఛనీయమయిన మార్పు వచ్చినట్లు కొందరు హెచ్చరించారు. అధ్యాపకులు బోధన విషయంలో కొన్ని ఇబ్బందులని ఎదుర్కొంటే విద్యార్థులు కొత్త కోర్సుకి ఏమాత్రం అలవాటుపడలేక పోతున్నట్లు చెప్పబడేది. ఇప్పుడు తిరిగి ఇంటర్మీడియెట్ పద్ధతికే ఆదరణ లభిస్తోంది. ఇంతకి ముందు జరిగిన చర్యని పట్టి "ఇంటర్" పూర్తి చేసినవారు మొత్తంమీద డిగ్రీ కోర్సులకి అన్ని విధాలుగా నూ అర్హులుగా ఉండాలి. రెండవసారి పరీక్షలు అంటే ఇంటర్మీడియెట్ పరీక్షలపట్ల కొంత సందేహం వెలువడినట్లే. విద్యార్థులలో ఇది అసంతృప్తిని కలిగించినా ఆశ్చర్యపడనక్కర లేదు. విశ్వవిద్యాలయం వారు కొత్త విధానం విషయంలో ఇబ్బందులని వీలయినంతదాకా తగ్గించటానికి ఎన్నో చర్యలు తీసుకుంటున్నారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నందుకు వారిని అభినందించేవారు నిందరో ఉండక తప్పదు. మరొక దృష్టితో చూసినట్లయితే, పరీక్షల సంఖ్యని అధికంచేసి చదువు లన్నిటికీ ఒకే పరీక్ష ముఖ్యమయినది కారాదన్న వాదానికి కొత్త అవకాశాలు విర్రవీగుతున్నట్లు భావించవచ్చు. ఏ విద్యావిధానమయినా సక్రమంగా కొనసాగాలంటే సమాజం మొత్తంమీద చదువులపట్ల గౌరవం ఉండాలి. విద్యార్థులలో అధ్యాపకుల మీద గౌరవం పెరగాలి. అధ్యాపకులు తమ వృత్తి యొక్క ప్రాముఖ్యతని చక్కగా అర్థం చేసుకొనాలి. దురాశిక కాలంలోకి ప్రవేశిస్తున్న భారతదేశంలో ఏ ప్రయోగమయినా ఎంత సంచలనాన్ని కలిగించక మానదు.

భారత్-పాక్ చర్చలు: జమ్మూ జాతీయ మహాసభ హర్షం

జమ్మూ, ఏప్రిల్ 26 : భారత్ పాకిస్తాన్‌ల మధ్య తిరిగి చర్చలను ప్రారంభింపజేయడానికి ఉద్దేశింపబడిన ప్రతిపాదనపట్ల హర్షాన్ని వెలిబుచ్చుతూ జమ్మూ కాశ్మీరు జాతీయమహాసభ నిన్న ఒక తీర్మానం చేసింది.

రాష్ట్రంలోని రాజకీయపరిస్థితిని గూర్చి చర్చించడానికి ఈ మహాసభ ఇక్కడ రెండు రోజులు సమావేశమవుతున్నది

అధీన రేఖకి అవతల ఉన్న జమ్మూ—కాశ్మీరులోని మీర్పూర్ వంటి ప్రాంతం రాజ్యాంగబద్ధంగా, వాస్తవంగా ఈ రాష్ట్రంలోని భాగమేనని, పాకిస్తానులో జరిపే చర్చలలో ఈ విషయాన్ని విస్మరించరాదని తీర్మానంలో నూచించబడింది.

జాతీయ లక్ష్యాల సాధనకు సమష్టిగా చర్యను తీసుకోవడానికి సిద్ధపడాలని రాష్ట్ర ప్రజలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

కేంద్రం, షేక్‌అబ్దుల్లా మధ్య కుదిరిన ఒప్పందాన్ని గురించి తీర్మానంలో ప్రస్తావించబడింది. ఈ ఒప్పందం రాష్ట్ర రాజకీయ రంగంలోని అనిశ్చిత పరిస్థితిని తొలగించి రాష్ట్రం అభివృద్ధి చెందడానికి, ప్రజల స్థితిగతులు మెరుగు పడటానికి అంతరాలేని అవకాశాలు కలిగించిందని తీర్మానం తెల్పింది. కొత్త లక్ష్యాలు, కొత్త పరిస్థితులు, అవసరాల కనుగుణంగా పార్టీ నియమావళిని పునఃరూపొందించడానికి రెవిన్యూ మంత్రి శ్రీ మీర్జా అఫ్జల్‌బేగ్ అధ్యక్షతన ఒక గుర్తుసభ్యుల సంఘాన్ని నియమించడానికి నిర్ణయం చేసుకుంటూ సమావేశం మరో తీర్మానం చేసింది.

పిసి న్నుడుల పరాభాయ్, తదితర జాతీయ మహాసభ నాయకులు, కార్యకర్తల వ్యవహారపట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ సమావేశం మరో తీర్మానం చేసింది.

సాగర్ ఆయకట్టు: రెండవ పంటకు నీటిసరఫరా బంద్

హైదరాబాదు, ఏప్రిల్ 26: నాగార్జున సాగరు ఆయకట్టు ప్రాంతారు 1976—76 సంవత్సరంలో రెండవపంటకు నీటి సరఫరా వుండదు. ఈ సంగతిని రైతులు గమనించాలని ప్రభుత్వ సమాచారశాఖ తెలుపుతోంది.

సాగర్ ఎడమకాలవ క్రింది భూములకు నెం 8 నుంచి కుడికాలవ క్రింది భూములకు ఈ నెల 15 నుంచి నీటి సరఫరా నిలిపి వేయబడుతుంది.

మన పురావస్తు సంపద సంస్కృతులను కాపాడు టెట్లు?-5

జీర్ణదేవాలయాల ఉద్ధరణ

పూర్వకాలమున జీర్ణించిన దేవాలయములను పాలకులు, దాతలు పునర్నిర్మించుకొనేవారు. అట్టి పరిస్థితులలో పురాతన వాస్తుశైలి కట్టడాలలోనికి మార్పు తీసుకువచ్చేవారుగాదు. దాని నర్థం చేసుకొని అలవాటైనన్న శాసనములను సహితము అతికించుకొనుటతో మరల చెక్కించేవారు. ముఖ్యంగా చోళ మహారాజులు నిర్మించిన తంజావూరులోని రాజరాజేశ్వరాలయము దీనికి నిదర్శనము. అక్కడి శిలామూర్తులు, పంచలోహపు పుష్పమూర్తులు వికారంగానో విరిగి లేక చిద్రపడినవి పూజకు అర్హములు కావు. నిరర్థకంగాపోవు. వీనికి బదులుగా కొత్తవాటిని చేయించుటలో నెంతో ఆసక్తి. యీచారము ప్రకారము, మూర్తి లక్షణమునకు కట్టిలోటు రానీయక శాస్త్రరీతిగా చేయించేవారు. కొద్దిగా భగ్నమైన, మూర్తిని పారవేసేవారు కాదు. జీర్ణోద్ధరణ చేయుటలో యెంతో నేర్పు జాగ్రత్తలను చూపేవారు. ఇటీవల ద్రవ్యకాలలో అమరావతి స్తూప ప్రాంతమున నాకొక బోధి సత్వ పద్మపాణి విగ్రహము లభ్యమయినది. యద్భోప నీతము, పశస్థలమునై గ్లిలి అరిగి పోయిన భాగములను గచ్చుతో పూరించి, కాని తరువాత ముఖము కళ్ళు పరిగి చిత్రము— 14

పోయినవి కనబోలును నిర్మించినైనిలి. ఇటీవల కొద్ది దశాబ్దాలుగా పెద్ద పెట్టున, అధికార, అనధికార సంస్థలు, దక్షిణాది నాటుకోటనెట్టియార్లు,

14. బోధిసత్వ పద్మపాణి
అమరావతి శిల్పము.

(2) శాసన బుండెడిది. పూర్తిగా తుడివి వేశారు. ఇదివరలో నీ శాసన బు ప్రచురితమైనది కాన దీని ప్రాముఖ్యత కొంతైనా, తెలిసికొనగలిగాము. అట్లే తిరువతిలోని వెంకటేశ్వర విష్ణు దేవాలయ సంబంధ గూడపూర్తిగా సీమెంటుతోకట్టి, గోడలకు రంగులు స్ప్రేచే, విద్యుద్దీపాలంకరణతో ప్రాచీన వాస్తువును, శిల్పాలను కప్పివేశారు. ఒంగోలు చేరువగా నున్న ఉప్పుగుండూరాను గ్రామములో ఛిధిల బడ్డ ఆవశేషములున్న చేనుకలదు. ఇచట పెద్ద యిటుకలు, సాతవాహన—ఇక్ష్వాకు కాల మనాటి క్రీ. శ. 1—3 వ శతాబ్ది నాటి పాత్రలు వెల్లడాయి శిల్పములు, శిథిల స్తంభములు కానవచ్చుచుండును. రెండు దశాబ్దాల క్రిందటనే రెండవ ఇక్ష్వాకు మహారాజగు మరపురుషుదత్తుని 20— ఏ రాజ్య సంవత్సరములో వేసిన దాన శాసనము కల్గిన బద్ధ ఆయక స్తంభ మొకటి బయట పడింది. శ్రీ రావిప్రోలు సుబ్రహ్మణ్యం గారు ఈ సంగతి తెలిసిన వెంటనే ఆ స్థలమునకు, దొరకిన బుద్ధమూర్తులనుమ్యూజియమునకు తరలించిరి. కాని శాసనస్తంభము పెద్దదియగుటచే, అప్పట్లో దాని ప్రతి రూపమును మాత్రము తీసి ప్రచురించినారు. తర్వాత కొద్ది నెలలకు ఆ స్తంభమును గొనివచ్చు సుద్దేశముతో మరల యచ్చటికి పోయిరి. అప్పటికే ఆ చేనుగల ఆసామి దాన్ని సమాలంగా ముగ్గుగా వేసినాడు. ఈవిధంగా మరింకెన్నిచోట్ల శాసనము లున్న రాళ్ళు, లోహపు వస్తువులు రూపుమాపు చున్నారో? చెప్పజాలము. ఇట్టి వనులు కేవలము తెలియక చేసినవి కావు.

(ఇంకా వుంది)

ఐ. కార్తికేయ శర్మ

(అధ్యక్షుడు, భారతీయ పురావస్తు పర్యేక్షణ, వాయవ్య విభాగం, హైదరాబాదు.)

ప్రాచీన హిందూ దేవాలయములను పునరుద్ధరించుచున్న తీరు. గర్హింపవలసియున్నది.

శ్రీశైలమున అనేమారెడ్డి కట్టించిన వీరశిరోమండపము, యిప్పుడు కళ్యాణ మంటపమైనది. పితరాళ్ళు శాసనములున్న వానిని కూడ ముక్కలు గావించిరి. గజపతిరాజు కపిలేశ్వరుని శాసనము నశించిపోయినది. కాకతీయుల నిర్మితములైన అంగాలయములను పూర్తిగా రూపుమాపి ఎందోమెంటువారు ఆఫీసులుగా వాడుచున్నారు. గర్భాలయపు ముందున్న మండపము పైని విజయనగరరాజు దేవరయని మానుకోవలని చెప్పటం బాధాకరంగా ఉంది. రైతులు ఎప్పుడు కూడా ధరల విషయంలో వర్మి పోరాడుచే వున్నారు. కాని ప్రభుత్వం పాటుకు ధాన్యం ధరలను పెంచకపోగా భూమి శిస్తులను మాత్రం ఏటేటా ఏదో రూపంలో పెంచుతూనే ఇటువంటి ఉద్యోగులు చేయటం బాధాకరంగా ఉంటుంది.

ఉదాహరణకు పోయిన సారవ ఇంట తీసుకుంటే సగటు ఎకరాకు 10 బస్తాలు మించి పండలేదు. అంటే ఆదాయం సుమారు రు. 600 లు రాగా వ్యవసాయ ఖర్చులు, శిస్తులు, ఎరువులు వస్తువులు కలిపి సుమారు రు. 700 లు దాకా అయినది. అంటే రైతుకు ఎకరాకు రు. 100 లు నష్టం వచ్చింది. కాని ఎక్కడా శిస్తు మాఫీ చేయటంకాని, కనీసం వాయిదా వేయటంగాని చెయ్యకపోగా, జప్తులు, అరెస్టులు మొదలగు తీవ్ర పత్రిదుల ద్వారా శిస్తులు, లెవీ ధాన్యాల వసూలు చేయటం, కొన్నిచోట్ల అత్యవసర పరిస్థితిని ఆసరా చేసుకొని అధికారులు రైతులపై తీవ్రంగా ప్రవర్తించటం, రైతులను దొంగగా చిత్రించటం కూడా జరిగింది.

ఇన్ని రకాలుగా రైతుపై భారం మోపుతూ రైతు పండించే పంటకు మాత్రం గిట్టుబాటు ధర కోరటం సబబు గాదనటం ఏమి న్యాయం?

హామీనేని పురుసోత్తం, సహాయ కార్యదర్శి, గుంటూరు జిల్లా రైతు సమాఖ్య, పేరకల పూడి, తెనాలి తాలూకా.

లేఖలు

టైపు మెకానిజం పరీక్షలు

ఆర్యా, నిన్నటి దినపత్రికలో జరగా 4—4—76న తేదీ సాంకేతిక విద్యా శాఖామాత్యులు గారైన శ్రీ భట్టం శ్రీరామమూర్తిగారు టైపు లోయర్‌కు మెకానిజం పరీక్షలు రద్దు చేసినట్లు ప్రకటించుట చాల హర్షదాయకమైన విషయం, దీని ప్రభుత్వ సాంకేతిక విద్యాబోర్డు వారు నిర్వహించు ఈ పరీక్షలు సకాలములో జరుగుటలేదు. విద్యార్థులకు ఇది చాల ఇబ్బందిగా ఉన్నది. ప్రభుత్వమువారు ఈ విషయమును శీఘ్రమైన చర్యలను గైకొందురని ఆశిస్తున్నాను.

దమ్మాలపాటి హార్డ్‌వేరియుర్క, ప్రకాష్ నగర్, సర్దారుపేట.

సోలాపూర్‌లో....

ఆర్యా, ఈనెల ఎనిమిదవ తేదీ నాడు గౌరవనీయులు శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ గారు సోలాపూర్‌లోని తెలుగు సాంస్కృతిక సంఘ కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ నోముల స్వామిదాసు గారు అధ్యక్షత వహించిన ఈ సభలో సంఘ కార్యదర్శి శ్రీ వై. వీరయ్య ప్రసంగిస్తూ సోలాపూర్‌లో 3 లక్షల మంది తెలుగు వారు ఉన్నారనీ, మూడు తెలుగు సినిమా హాలులు ఉన్నాయనీ, 7 పాఠశాలలు ఉన్నాయనీ, అయితే ఉన్నతపాఠశాల సౌకర్యం లేదు కనుక అది ఏర్పాటు కావాలనీ, ఈ ఏర్పాటు ఆం. ప్ర. ప్రభుత్వంవారు చెయ్యాలనీ అన్నారు. కార్యక్రమాలలో శ్రీయుతులు ప్రగడ కోటయ్యగారు, పసమాల లక్ష్మణ గారు, ఎర్రెంకల రామచంద్రగారు, అవ్వాల్ విఠల్‌గారు అల్లం రాజారావుమార్తిగారు, చిల్లం రాంకృష్ణగారు కనికె. శివప్పగారు పాలుగొన్నారు. స్థానిక ప్రతినిధులుగా శ్రీయుతులు బొల్లి వీరప్ప, కొండా భీమయ్య, ధర్మన్న సాధాలే, ఫలపారి అంబర, సింగిరాల మల్లయ్య మొదలగు వారు పాలుగొన్నారు. వీరేకాక, శ్రీ జానకర్, లిగీవాలే, దేవదాస్ చవ్‌హాన్, రాందాసుకోడం, సి. వి. నరసయ్యలు కూడా పాలుగొన్నారు. దీనంతటినీ బట్టి సోలాపూర్‌లో తెలుగు సాంస్కృతికాభివృద్ధి ఎటువంటిదో తెలుసుకోవచ్చు.

ఏ. శ్రీనివాస్ (సభ్యులు), వై. వీరయ్య కార్యదర్శి, తెలుగు సాంస్కృతికసంఘము, శ్రీరామపందిరము, దాజీపేట, సోలాపురం.

న్యాయమా ?

ఆర్యా, ఈనెల్ల ఎనిమిదవ తేదీ నాడు సాయంత్రం నిర్వహించిన తొలి వ్యవసాయ మహాసభలో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వెంగళరావు వినియోగదార్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రైతులు పంటకు అధికధరలను కోరటం న్యాయమా? అని ప్రశ్నించారు. ఈ రెండు సంఘాలు ఒకే సమస్యపై పరస్పర విరుద్ధంగా ఎలా వ్యవహరించగలవు?

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

వనజ గిరిజ	శాంతి, రీగల్, రాజేశ్వరి
రాజరాజచోళుడు	సుదర్శన్ 35, వీర
ఈకాలపు పిల్లలు	ప్రభాత్, పారడైజ్
అస్తికోసం	కమల్,అంజలి,బాలాజీ
మహాకవి క్షేత్రయ్య	పంగం
మనుషులంతా ఒక్కటే	బసంత్,చిత్రాణి
అరాధన	సుదర్శన్—70,అంకార్
ఆదర్శకుటుంబం	సాగర్
అంతులేని కథ	దీపక్
యవ్వనం కాటేసింది	అమర్
పాడిపంటలు	జగత్
పిచ్చి మారాజు	అప్సర
వంతాలు సౌభాగ్యం	వోబుల్
ఇద్దరూ ఇద్దరే	వెంకటేశ
ప్రేమబంధం	శ్రీనివాస—35
కవిత	సెలెక్ట్
గూఢచారి 116	శారద
సొగ్గాడు	రాజమహల్
రాధమ్మపెళ్ళి	విజయలక్ష్మి

హిందీ:

పబ్లీసే బడా రూపాయియా	జమ్రుద్,అశ్వ, నటరాజ, శోభన
శంకర్ శంభు	అశోక్, అల్కా, సంగీత్, శాస్
బే ఇమాన్	లత
ప్రేమ్	పాలస్
జవాబ్	రూపమహల్
తపస్య	రాయల్
ధరమ్ కరమ్	దిల్‌షాద్
కాలీచరన్	నవ్‌రంగ్, ప్రశాంత్
కేల్ కేల్ మే	మినర్వా
సంఘర్ష్	సుధా
షోలే	రామకృష్ణ—70
అందాజ	టివోలి
కభీ కభీ	విక్రాంతి, మనోహర్
గీత్ గాతా చల్	రామకృష్ణ—35
ఆదీమ్ అవుర్ ఇన్‌సాన్	అజంతా
విశ్వాస్‌ఘాత్	కల్పన
జమీర్	లీలాండ్
ఆదీమ్	క్రిష్ణ
అన్‌హోనీ	సత్య

ఇంగ్లీషు

కాసిల్ కీప్	లైట్‌హవుస్
ది టవరింగ్ ఇన్‌ఫెర్నో	స్కైలైన్
డేంజర్ డయబాలిక్	ప్లాజా
పారిస్ ఎట్ యూ	లిబర్టీ

ఉదయంసినిమాలు

తెలుగు :

సుమంగళి—	విజయలక్ష్మి
పెళ్ళికానుక—	మీనా
భాగ్యరేఖ	ప్రభాత్
మెరుపుదీరుడు—	వెంకటేశ్వ
కవిత—	శాంతి
మాయాబజార్—	సంగీత
నిండుహృదయాలు—	బాలాజీ
అపూర్వ చింతామణి	రూపమహల్
గురేబకావళికథ—	టీవోలి
చెంచులక్ష్మి	అంజలి
అభిమానం—	సుదర్శన్ 70
నవగ్రహపూజామహిమ—	కమల్
పుత్రుడు	కల్పన

హిందీ :

ఖోటేసిక్కే—	లక్కీ
పావన్‌బాదో	పాలస్
అంకుర్—	స్కైలైన్
ఖూన్‌ఖూన్—	శ్రీనివాస
జై మహాలక్ష్మి మా—	దిల్‌షాద్
దోబదన్—	నటరాజ
ఎ గుల్‌స్తాన్ హమారా	ప్రభాత్
బేనామ్—	బసంత్
భాభి—	విక్రాంతి
సైతాన్—	పారడైజ్
మేరా జీవన్ సాథీ—	నవ్‌రంగ్
టిప్పుసుల్తాన్—	లత
నయా జమానా	అజంతా
ఇంగ్లీషు	
నెవాడాస్మిత్—	సంగీత్

మద్రాసు, ఏప్రిల్ 26: దేశంలో రక్షణ పారిశ్రామిక ఉత్పత్తి సంస్థలలో ఉత్పత్తి పట్టు, రక్షణ విషయంలో స్వయంసమృద్ధి సాధన పట్ల రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ సంతృప్తిని వ్యక్తం చేశారు.

సినీ నేపథ్య గాయని శ్రీమతి పి. సుశీలకు 25-వ హైదరాబాద్ ఫిలిం సర్కిల్ అధ్వర్యాన సమ్మానం, 'సంగీత సరస్వతి' బిరుద ప్రదానం జరిగాయి. సంగీత దర్శకుడు శ్రీ కె. వి మహాదేవన్‌కి 'సంగీత చక్రవర్తి' బిరుద ప్రదానం కూడా జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహించిన సభలో గవర్నరు శ్రీ సుఖాడియా వారిరువురికీ బిరుద పత్రాలను అందచేయటం: శ్రీ మహాదేవన్ దర్శకత్వంలో శ్రీమతి సుశీల పాటలు పాడటం; ఉత్సవానికి వచ్చిన ప్రజా సమూహం ఈ చిత్రాలలో చూడవచ్చు. గవర్నరుకు విడమువైపున వున్నవారు ఫిలిం సర్కిల్ కార్యదర్శి శ్రీ టి. సుబ్బరామిరెడ్డి.

రాష్ట్రంలోఏభాషలోసినిమా తీసినా ప్రభుత్వ సబ్సిడీ

తిరుపతి, ఏప్రిల్ 26 : ఆంధ్రప్రదేశ్ తెలుగులోనే కాక ఏ భారతీయ భాషలో చిత్రం నిర్మించినా రాష్ట్రప్రభుత్వం సబ్సిడీ యివ్వగలదని ఆర్థిక సమాచారశాఖల మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అన్నారు.

చిత్తూరులో శ్రీ వెంకటేశ్వర కళా కేంద్రం ఆడిటోరియంకు శంకుస్థాపన చేస్తూ శ్రీరంగారెడ్డి హిందీ, తమిళ చిత్రాల నిర్మాణానికి హైదరాబాద్ ఎన్నో అవకాశాలు కలిగిస్తున్నదని అన్నారు.

గ్రామీణ ప్రాంతంలో థియేటర్లను తక్కువ ఖర్చుతో నిర్మించే పథకాలను గురించి చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఆలోచించాలని మంత్రి కోరారు.

ఒక తెలుగు పత్రికలో ఆదివారం వార్షికోత్సవంలో ప్రధాన అతిథిగా ప్రసంగిస్తూ శ్రీ రంగారెడ్డి వార్తలను అభిప్రాయాలనూ ప్రకటించటంలో పత్రికలు నిగ్రహం చూపాలనీ, ప్రజల సమస్యలకు విశేష ప్రాధాన్యత యిచ్చి వాటికి పరిష్కారాలు సూచిస్తే ప్రభుత్వం హర్షించగలదనీ అన్నారు.

వార్షికోత్సవ సందర్భంగా ముద్రించబడిన ప్రత్యేక సంచికను సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యలక్ష్మి విడుదల చేశారు.

ఉస్మానియా జర్నలిజం పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26 : ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆగస్టులోనే నిర్వహించిన జర్నలిజం మాస్టర్ డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు ఈ క్రింద ప్రచురిస్తున్నాము.

ఫస్ట్‌డివిజన్—నం. 1 మాత్రం.

సెకండ్‌డివిజన్—2, 5, 7, 8, 10, 12, 16, 17.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 : కేంద్ర మంత్రి శ్రీ కె. చంద్రా మృతికి లోక్‌సభ నేడు సంతాపాన్ని వెల్లడించింది. సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో 25 సాయంత్రం జరిగిన దేశోద్ధారక జయంతి ఉత్సవ సభలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ప్రసంగిస్తున్న దృశ్యం. వేదికపై కనిపించే మిగతావారు (ఎడమనుంచి కుడికి) క్రీయుతులు ముదిగొండ వీరభద్రమూర్తి, కొత్తపల్లి వీరభద్రరావు, సహకారమంత్రి బత్తిన సుబ్బారావు, అవ్వా సత్యనారాయణ.

దేశంలో పోలియో వాక్సిన్ ఉత్పత్తి

బొంబాయి, ఏప్రిల్ 26 : దేశంలో ప్రప్రథమంగా పోలియో వాక్సిన్ తయారు కానున్నది. బక్కడి పాస్ట్యూర్ ఇన్‌స్టిట్యూట్‌లో మే నెల 29న లేదీనుంచి ఈమందు ఉత్పత్తి ప్రారంభం అవుతుంది.

ఈ ఇన్‌స్టిట్యూట్‌లో పోలియో మందు ఉత్పత్తి చేయడానికి కావలసిన యంత్రాలను పరికరాలను నెలకొల్పారు. ఈ పోలియో వాక్సిన్ ఉత్పత్తి విభాగం 1978—80 నాటికి పూర్తి ఉత్పాదకశక్తి మేరకు ఉత్పత్తి జరుగుతుంది. అప్పుడు దేశం అవసరాలు తీరడమే గాక విదేశాలకు కూడా ఈ మందును ఎగుమతి చేయడం సాధ్యపడగలదు.

ప్రస్తుతం భారత్ రు. 10 లక్షల వ్యయంతో 1 కోటి పోలియో వాక్సిన్ డోసులు తెప్పించుకుంటుంది. ప్రదేశంలో ఈ మందు లభ్యతోనే ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది.

ఉస్మానియా జర్నలిజం పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 26 : ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆగస్టులోనే నిర్వహించిన జర్నలిజం మాస్టర్ డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు ఈ క్రింద ప్రచురిస్తున్నాము.

ఫస్ట్‌డివిజన్—నం. 1 మాత్రం.

సెకండ్‌డివిజన్—2, 5, 7, 8, 10, 12, 16, 17.

వెంగళరావు, రఘురామయ్య ప్రసంగాలు-ప్రవచనాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 26: గుంటూరు జిల్లాలో శ్రీ కొత్త రఘురామయ్య రోజులు పాటు, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఒక్కరోజు జరిపిన పర్యటనకు కమిట్టీలుగా సుస్థిరపాలన లక్ష్యకరణను వారు పదేపదే వాక్కాణించినట్టు తోస్తున్నది. ఎన్నికలు ఉన్నా లేకపోయినా శ్రీ వెంగళరావు తాను కట్టం కొనసాగడం ఉద్యమమని శ్రీ రఘురామయ్య తెనాలిసభలో అంటూ మంచిపనులు చేసిన వారిని ఎవరు ఎంచలేరన్నారు.

ఎన్నికలకు ఎంతకాలం ముందు ఎమర్జన్సీ ఎత్తివేయాలని చట్టంలో ఉంది? అని ఈ ప్రతినిధి ఒక ప్రయివేటు గోష్ఠిలో శ్రీ రఘురామయ్యను ప్రశ్నించగా, చట్టంలో అటువంటిది ఏమీలేదన్నారు.

అయితే ఎన్నికలకు ఎంతముందు ఎమర్జన్సీ ఎత్తివేయాలని కేంద్రమంత్రివర్గం భావిస్తుందని ఈ ప్రతినిధి తిరిగి ప్రశ్నించగా, ఈ విషయం గురించి ఇంకా ఆలోచించలేదని ఆయన జవాబిచ్చారు.

పదేళ్లలో వివాదాన్ని కోర్టు బయట పరిష్కరించింది మీరు ఒక్కరే అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తనను అభినందించిన సందర్భాన్ని శ్రీ వెంగళరావు తెనాలి సభలో ప్రస్తావించి, ఆమె ఆ మర్నాడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సరుభావం ఇతరులందరికీ ఆదర్శప్రాయమని చెప్పినట్లు వెల్లడించారు.

వాయిద్య చతుష్టయం

తెనాలి సభలో శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ప్రసంగిస్తూ, తాను, శ్రీ వి. బి. రాజు, శ్రీ రఘురామయ్య, శ్రీ వెంగళరావు నాయక చతుష్టయంగా అభివర్ణించారు. దీన్ని శ్రీ రఘురామయ్య చురుక్తి విసురులతో ఇది వాద్య సంగీత చతుష్టయమని, వీరలో శ్రీ వెంకటనారాయణ సారంగి, శ్రీ వెంగళరావు సన్నాయి, శ్రీ వి. బి. రాజు డోలు, తను మద్దెల వాయిస్తున్నట్లుగా అన్నారు.

* * *

తెనాలి సభలో ఒక వ్యక్తి వేదికపైకి పరుగున వచ్చి ఇల్లన్నపనం ఇట్టాపై ఒక విజ్ఞాపన పత్రం ఆయనకు అందజేయడం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించి, ఇదివరకటి కాలంలో ఏ వ్యక్తి అయినా పాలకునితో ఇంతటి చొరవ తెచ్చుకున్నదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, తన ధర్మం ఇటువంటిది చూడటమే నన్నారు.

* * *

రాష్ట్రంలోని 8 లక్షల అర్హత కుటుంబాలకు ఉచితనీయస్థితిలో ఉన్నందున వారి పరిస్థితులను మెరుగుపరచవలసిందిగా రాష్ట్ర ఆంధ్రరాష్ట్ర అర్బన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఘనపురం ఎల్ నరసింహారావు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

* * *

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో అందరూ సమ్మె చేశారని శ్రీ రఘురామయ్య తెనాలి సభలో అనగా, శ్రీ వెంగళరావు బోర్డు కలుగ చేసుకొని భార్యలు మాత్రం సమ్మె చేయలేదన్నారు.

శ్రీ రఘురామయ్య వెంటనే అందుకొని తనసభకు చలామణికి లేదా జరుగలేదని బయట ఉద్రేకాలు ఇంట్లోనూడా ఉండటం సహజమని అన్నారు.

* * *

తెనాలి సభలో వేదికపైకి ఒకరు వచ్చి 13 గురి తరపున తమ తమ పేర్లతో విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. శ్రీ వెంగళరావు ఆక్కడికక్కడే బిల్లా డి.ఆర్.ఓ. శ్రీ కె.ఎస్. శర్మను పిలిచి సంప్రదించి 6 మాసాలలో వీరికి ఈ పట్టాలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.

శ్రీ భారత్ చంద్ర

హైదరాబాద్, ఏప్రిల్ 26 : నల్గొండ పోలీసు సూపరింటెండెంటు శ్రీ భారత్ చంద్రను కేంద్రప్రభుత్వ ఇంటిలిజెన్స్ బ్యూరోలో మూడు సంవత్సరాల పాటు పని చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం సంపుతున్నది. న్యూఢిల్లీ, ఇంటిలిజెన్స్ బ్యూరోలో ఆయన అసిస్టెంటు డైరెక్టరుగా పుంటారు.

నగర వార్తలు

శ్రీ బ్రహ్మానందరెడ్డి పర్యటనలో మార్పు

రాష్ట్రంలో కేంద్ర అంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పర్యటన కార్యక్రమంలో మార్పులు జరిగాయి. సవరించిన కార్యక్రమం ప్రకారం ఆయన ఈ నెల 28వ తేదీ రాత్రి 10 గంటలకు చిరుమామిళ్లనుంచి కారులో విజయవాడ చేరుకొంటారు. మరుసటి రోజు ఉదయం 5 గంటల 30 నిమిషములకు ఆయన గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో సికిందరాబాదు చేరుకొని, అదేరోజు ఉదయం 7 గంటల 30 నిమిషములకు విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళతారు.

భగవాన్ మహావీర్ నృత్యనాటకం

ఢిల్లీ జాతీయ కళాకేంద్రం వారి భగవాన్ మహావీర్ నృత్య నాటకం నేడు 27వ తేదీ సాయంత్రం 7—30కు రైల్వే రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ప్రదర్శింపబడుతుంది. గవర్నరు శ్రీ సుఖాడియా ప్రారంభోత్సవం జరుపుతారు.

రాష్ట్రంలో పూర్తి మద్య నిషేధం

కార్యకర్తల చతుర్థ మహాసభ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 26 : అంచెలవారీగా రాష్ట్రంలో పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలని, ప్రపంచ మద్యనిషేధ కార్యకర్తల మహాసభను జరపాలని ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ కార్యకర్తల చతుర్థ మహాసభ తీర్మానించింది.

12 అంశాల కార్యక్రమాన్ని బలపరచేందుకుకూడా మహాసభ తీర్మానించింది.

ఈ సభ కర్నూలుకు 96 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహానందిలో జరిగింది. ఎక్సైజుశాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తంరెడ్డి ప్రసంగిస్తూ పన్నెండంశాల కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చే ఏడాది నుండి గిరిజన ప్రాంతాలలో కల్లు దుకాణాలను లంగించాలనిఆలోచిస్తోందన్నారు.

త్రాగుడు తెచ్చే అనర్థాలను గురించి ప్రజలకు తెలియజెప్పాలని ఆయన స్వచ్ఛంద సంస్థలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మద్యనిషేధ మండలి అధ్యక్షురాలు శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ బి. సి. హెచ్. రంగారెడ్డి స్వాగత వచనాలు పల్కారు. రాష్ట్రంలోని అన్నిప్రాంతాల నుండి 150 మంది డెలిగేట్లు హాజరయ్యారు. రాష్ట్ర యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు, తదితరులు ప్రసంగించారు.

పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సర్వీసు

హైదరాబాదు, ఏప్రిల్ 26 : రాష్ట్ర వ్యాప్తముగా నాన్‌పీస్ టెంపరరీ టీచర్లు, జిల్లాపరిషత్‌లోను, పంచాయతీ సమితులలోను పనిచేస్తూ 1—10—75 నాటికి ఒక సంవత్సరం సర్వీసున్న వారినందర్నీ జిల్లా సర్విషన్ సెలక్షన్ కమిటీల: స్పెషల్ ఇంటర్వ్యూలకు పిలిచి, వారి సర్వీసు రెగ్యులరైజేషన్ చేయవలసినదిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందులకు శాసనమండలి సభ్యులు శ్రీయుతులు మార్పు బాలకృష్ణమ్మ, సింగరాజు రామకృష్ణయ్య, యు. జె. మాటీక్యారావు డి. శివరామరాజు ఒక ప్రకటన ద్వారా తమ హర్షాన్ని ప్రకటించారు.

రాష్ట్ర వ్యాప్తముగా 1969 నుండి జిల్లాపరిషత్‌లకు సెలక్షన్ కమిటీలు లేనందున కొన్నివేల మంది టీచర్లు టెంపరరీగా పనిచేస్తూ పొందవలసిన సౌకర్యములు పొందలేక పోవుచున్నారు. దీనిపై 1—10—73నాటికి ఒకసంవత్సరం సర్వీసు వుండి ప్రేక్షన్నా, లేకపోయినా వారిని స్పెషల్ ఇంటర్వ్యూకి పిలిచి, రెగ్యులరైజేషన్ జరపాలని ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులు అమలు జరుగనందున తమ విజ్ఞప్తి ననుసరించి ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ మరల చేసిందని వారు ప్రకటనలో తెలియచేశారు.

ఈ ఉత్తర్వులు అనుసరించి టెంపరరీ టీచర్ల సెలెక్షన్ సర్వీసు నుండి తొలగించరాదని, వెంటనే స్పెషల్ ఇంటర్వ్యూస్ జరిపి రెగ్యులరైజేషన్ జరపాలని విద్యాశాఖ డైరెక్టరుకు వేరే ఆదేశాలు కూడా పంపినారని ఉపాధ్యాయ ప్రతినిధులు తెలియజేశారు.

4వ టెస్ట్‌లో వెస్టిండీస్ గెలుపు

హుసేన్‌సాగర్‌లో విహార నావలు

హైదరాబాద్, ఏప్రిల్ 26: నగర మధ్యలోని హుసేన్ సాగర్‌లో కలుపు మొక్కలు, నాచు లాగివేశాక కుటుంబాలలో విహార యాత్రగా వచ్చే వారి కోసం రెండు లోంజు మాకాంకు పీలుగా విహార నావలు ఏర్పాటు అవుతాయి.

నగర జనాభా 23 లక్షలు. వారి అవసరాలకుగాను 6 సూత్రాల పథకం క్రింద రు. 150 లక్షలు భారత ప్రభుత్వం మంజూరు చేసింది. నగరంలో కొత్తగా నిర్మించనున్న 8 పార్కులు క్రిక్కిరిసిన జనాభా గల పాతనగరంలోని మీర్‌జమ్లా చెరువు, చందూలాల్ బరాదరి, మసాన్ టాంక్, పాటిగడ్డ ప్రాంతాలలో నిర్మాణం కాగలవు.

కింగ్‌స్టన్, ఏప్రిల్ 26 : వెస్టిండీస్ భారత్ ఆఖరి క్రికెట్ టెస్ట్ విచిత్ర పరిస్థితిలో అర్థాంతరంగా ముగిసిపోయింది. నిన్న వాల్సన రోజున వెస్టిండీస్ 391 పరుగులతో మొదటి ఇన్నింగ్స్ ముగించారు. భారత్ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి 5 వికెట్లకు 97 పరుగులు తీసేసరికి ఇన్ బాట్‌చేసే వ్యక్తి కనిపించలేదు, వోల్టింగ్ బంపర్లు, పేస్‌ల పర్లి గాయపడిన వారు ఆటకు పనికి రాకుండా పోయారు. దానితో భారత జట్టు నాయకుడు గేమ్ ఆటలో పుస్తకిర్యాన్ని వెనక్కి రప్పించాడు. ఆ అప్పుడ్స్ అన్నీ అంతన్నైంది. అప్పటికే భారత్ మొత్తం పరుగులు 403, వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి చకచకా 14 పరుగులు తీసి, 10 వికెట్లతో ఆట గెలిచారు. రబ్బరు కూడా వారికే దక్కింది.

జాతి పునర్నిర్మాణానికి పునరంకితం కావాలి: యువజనులకు పిలుపు

(స్వకీయ విలేఖరి)

అమ్మం, ఏప్రిల్ 26: దేశ పునర్నిర్మాణ కృషికి యువజనులు పునరంకితం కావాలని, రాష్ట్రనాయకులు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు గల క్రమశిక్షణ, దూరదృష్టి, దృఢ సంకల్పం, కష్టపడి పనిచేసే ఉదాత్తగుణాలను అలవరచుకొని రాష్ట్ర సమైక్యతకు, అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు ఉద్బోధించారు.

ఈ నెల 22న యిక్కడ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం ప్రసాదరావు అభినందన సన్మానసభలో ప్రసంగిస్తూ అయన యిందాకయిలో అన్నారు. "ముఖ్యమంత్రి నాయకత్వంలో 20 సూత్రాల ఆర్థిక పథకం యింతర రాష్ట్రాలలోకంటే మన రాష్ట్రంలో విజయవంతంగా అమలు జరుగుతోంది. శ్రీ వెంగళరావు గొప్ప రాజకీయ నాయకులే కాకుండా గొప్ప రాజనీతిజ్ఞుడు. యువజన కాంగ్రెస్ అయన అడుగుజాడల్లో నడిచి రాష్ట్రంలో బంగారుపంట సమృద్ధికరణకు కృషి చేయగలదు. శ్రీ ప్రసాద్ ప్రతిభా విశేషాలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పటిష్టతకు తోడ్పడగలవని ఆశిస్తున్నాను."

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యామాచారపు రంగారెడ్డి తమ స్వాగతోపన్యాసంలో యీ నాటి సమాజంలో యువజనుల పాత్రను నిర్దిష్టంగా చూపే ఆదర్శాత్మక సంస్థగా యువజన కాంగ్రెస్ రూపొందించబడుతున్నదన్నారు.

సమ్మానసభకు అధ్యక్షుడు శ్రీ కోట పుట్టయ్య ఖమ్మంజిల్లా రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తూ, ఒకే వ్యక్తి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వంలో పనిచేయడం జిల్లా కాంగ్రెసు నేర్చుకున్నదన్నారు. యువజనుల సమస్యల పరిష్కారానికి అందరూ పని చేయాలన్నారు.

జిల్లా నాయకులు శ్రీ జలగం కొండలరావు తమ ప్రసంగంలో రెండు ఉద్యమాలలోనూ, యువజనుల అలుపెరుగని త్యాగాలవల్ల కలిగిన సత్ఫలితాలు స్వరాజ్యం సంపాదించిన త్యాగమూర్తులు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారు' ఈ దేశాన్ని రక్షించుకోవలసిన బాధ్యత నేటి యువతరానిదే నన్నారు.

సభలో ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ కొప్పుల వెంకటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు, జిల్లా కేంద్ర సహకారబాంకు అధ్యక్షులు శ్రీ తుడతనేని సత్యం, ఎమ్మెల్సీ సహకార సంఘాల అభివృద్ధి బాంకు అధ్యక్షులు శ్రీ కాటూరి లక్ష్మీనరసయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ పాలంకి, శాసనమండలి సభ్యులు శ్రీ కోటగిరి వెంకటప్పయ్య, జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పిరాలశెట్టి పోలయ్య గారలు ప్రసంగించారు.

ఆత్మీయ సమావేశం ఖమ్మం శ్రీ వీరవెల్లి సరసింహారావు, శ్రీ కొమ్మినేని శేషగిరిరావు, శ్రీ జలగం ప్రసాదరావు, శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావులకు స్వాగతపత్రాలు సమర్పించారు. నలుగురు యువజన కాంగ్రెసు కార్యకర్తలు, అభిమానులు శ్రీ ప్రసాదరావును పూలమాలలతో ముంచెత్తారు. నలుగురు స్థానిక సన్మానవారు శ్రీ ప్రసాదరావును సన్మానపత్రాలు, నూతన వస్త్రాలతో సత్కరించారు. తుంబూరు పాలజుట్టు రైతుసంఘం అధ్యక్షులు శ్రీ బి. ఎస్. గుప్త శ్రీ ప్రసాద్‌ను అభినందించారు.

సన్మానితులు గౌరవార్థం శ్రీ మేళ్ల వెర్వు వెంకటసూర్యలక్ష్మి నరసింహారావు విందు చేశారు.

శాసనసభ్యుడు శ్రీ వంగా సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: భారత్ నుండి జరోపకు ఏప్రిల్ జులై మాసంలో బొగ్గు ఎగుమతి మొదటిసారిగా ప్రారంభంకాగలదు.

సిరిసిల్ల తాలూకాలో వడగళ్ల వాన: రు. 50 లక్షలు నష్టం

హైదరాబాదు, ఏప్రిల్ 26: కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా నేరెళ్ల రెవిన్యూ సర్కిల్‌లో వడగళ్ల వాన వడబంవల్ల 2,600 ఎకరాల్లో వంట నష్టమై పోయిందని, దాదాపు 150 పశువులు మరణించాయని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. సత్యనారాయణరావు, శాసన సభ్యుడు శ్రీ జి. భూపతి తెలియజేశారు.

14 గ్రామాలకు వాటిల్లిన ఈ నష్టం దాదాపు రు 50 లక్షల వరకు పుండవచ్చునని అంచనా.

వారు ఈ గ్రామాలలో పర్యటించినప్పుడు ప్రజలు కన్నీళ్లు పెట్టుకుని ఎంతో దీనంగా చేతులు జోడించి సహాయంకోసం అర్థించారని వివరించారు.

వరిపంట చేతికి అందే సమయం సమీపిస్తూవుండగా ఈ వడగళ్ల వానపడింది. ప్రజల కడగండ్లు దృష్టిలో పుంచుకుని ఈ ప్రాంతంలో భూమిశిస్తు, లేవీలను మాఫీ చెయ్యాలని, తక్కావీ సమస్యలు వాయిదా వెయ్యాలని, విత్తనాలు, ఎరువులు సరఫరా చెయ్యాలని, ఆహార ధాన్యాల సరఫరాకు వెంటనే గోడౌన్లు తెరవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ గ్రామాలలో ప్రజలకు ప్రత్యేక రుణ సదుపాయం కలిగించి, అందరికీ పని కలిగించే కార్యక్రమాలను చేపట్టాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

మొదటిగ్రేడ్ పండితులకు 5 అడ్వాన్సు ఇంక్రిమెంట్లు

హైదరాబాదు, ఏప్రిల్ 26: మొదటి గ్రేడ్ పండితులు ఎం. ఎ. ప్యాసైనవారికి, బి. యిడి. (టెంపరింగు అక్షరలేఖరిండగనే 5 ఎడ్వాన్సు యింక్రిమెంట్లు యివ్వబడుతుందని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినందుకు శాసన మండలి సభ్యులు (క్రీయుతులు మార్పు బాల కృష్ణమ్మ, సింగరాజు రామకృష్ణయ్య, యం. జె. మాటీక్యారావు తమ సంతోషాన్ని ప్రకటించారు.

గతంలో ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వులు ఆయా మానేజిమెంట్లు అమలు చేయక, బి. యి. డి. (టెంపరింగు అయిన వారికే వర్తిస్తుందని ఆటంకపరిచినందున ప్రభుత్వం మరల యీ ఉత్తర్వులు జారీ చేసిందని వారు ఆ ప్రకటనలో తెలియజేశారు.

విజయవాడ, ఏప్రిల్ 26 : పల్లంపల్లి జక్కుల కర్మాగారం 'లేఓఫ్' ప్రకటించి దుస్థితిలో ప్రభుత్వం దానిని తీసుకుని నడిపించాలని కార్మికులకు, చెరకు ఉత్పత్తిదారులకు కష్టం కలగకుండా చూడాలని కోరుతూ రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి శ్రీ బసవారెడ్డి ప్రధాన శ్రీపతి ఇందిరాగాంధీకి తంతి పంపించారు.

కర్నూలుజిల్లాలో పెద్ద ఎత్తున చెట్లు నాటే కార్యక్రమం

కర్నూలు, ఏప్రిల్ 26: కర్నూలుజిల్లా అటవీశాఖవారు చెట్లనాటే కార్యక్రమానికి పెద్ద ఎత్తున పూనుకున్నారు. చెట్లను పరిరక్షించడానికి అటవీరాన్ని (గ్రామాల ప్రజలకు తెలియచేసే కార్యక్రమాన్ని సైతం చేపట్టారు.

యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ వెంకటేశ్వరరావు ప్రకటించిన నాలుగు అంశాల పథకానికి అనుగుణంగా ఈ కార్యక్రమాలు చేపట్టబడ్డాయని కర్నూలుజిల్లా అటవీశాఖ కన్సర్వేటర్ శ్రీ వేణుగోపాలరావు విలేకరులకు తెలియచేశారు.

పాదాచారులకు అటూ యిటూ నీడలుచ్చే చెట్లను నాటడం జరుగుతుందనీ, అంతేకాక అంగళ్ళద దినుసులను గట్లపై తాటి చెట్లను నాటడం జరుగుతుందనీ ఆయన చెప్పారు.

అటవీశాఖ వారు జిల్లాలో ఆదర్శ గ్రామాల పథకాన్ని కూడ చేపట్ట గలరని ఆయన అన్నారు.

దుర్భిక్ష ప్రాంత అభివృద్ధి కార్యక్రమం క్రింద జిల్లాలో అడవులు పెంచే పథకాలను అమలు చేయటం జరిగిందని, ఈ సందర్భంగా ఎదురైన సమస్యలు అన్నిటినీ అధిగమించామనీ, చింత, కుంకుడు చెట్లు నాటేందుకు అటవీ ప్రాంతంలో కొన్నిస్థాలను గుర్తించటంకూడా జరిగిందనీ, ఒక్కొక్కస్థాలను నైశాల్యం ఒక సమస్యగనీ అయన చెప్పారు. పశు గ్రాసానికి పనికి వచ్చే గడ్డిని పెంచే కార్యక్రమం కూడా చేపట్టబడిందని అయన అన్నారు.

క్రయిస్తవ యువజన సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 26: ఆంధ్రప్రదేశ్ క్రయిస్తవ యువజన సమావేశం మే 1 వ సాయంత్రం 6 గంటకు ఎం. డి. జేబేలు అలయం (సోల్కొండ పౌరస్త్వ, హైదరాబాద్)లో జరుగుతుందని క్రయిస్తవ యువజన సంస్థ సమావే

ఆంధ్ర సచిత్రవారపత్రిక చదవండి

జీపు-ట్రక్కు ఢీ: ఒకని మరణం

నాసిక్, ఏప్రిల్ 25: ఇక్కడికి 90 కిలో మీటర్ల దూరంలో దాండ్వాడ్ వద్ద ఒక జీపు ట్రక్కును గుద్దుకున్న ఫలితంగా సంభవించిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడి కక్కడ మరణించగా మరో యిద్దరు అమ్మాయిలు గాయపడ్డారు.

గాయపడిన అమ్మాయిలను నాసిక్ సివిల్ హాస్పిటల్లో చేర్చారు.

ఆంధ్రప్రదేశ్ రజకసంఘం కార్యవర్గం

హైదరాబాదు, ఏప్రిల్ 26:. ఆంధ్రప్రదేశ్ రజక సంఘంవారు ఇటీవలి అశోక్ నగర్ అంబ దేవాయంలో మాజీ మునిసిపల్ కౌన్సిలరు శ్రీ వై. వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై 1976—79 కి ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకున్నారు.

శ్రీ బొమ్మరాజు జనార్దన్—అధ్యక్షుడు, శ్రీరాములు ఉపాధ్యక్షుడు, శ్రీ రుద్రపాల అంజనాలు—ప్రధాన కార్యదర్శి, శ్రీ యాదగిరి—సహకార్యదర్శి. శ్రీ ఎన్. పోచయ్య—కోశాధికారి.

ఆంధ్ర సారస్వత పరిషత్ పరీక్షల ఫలితాలు

హైదరాబాదు, ఏప్రిల్ 26: ఆంధ్ర సారస్వత పరిషత్తు ఫిబ్రవరిలో నిర్వహించిన ప్రథమిక, ప్రవేశ, విశారద పూర్వోత్తర భాగ పరీక్షాఫలితాలు ఈ క్రింద ప్రచురిస్తున్నాము:

ప్రాథమిక

ప్రథమ శ్రేణిలో ప్రథములు శ్రీ సత్యదేవ అప్పలు 199 (హనుమకొండ), ద్వితీయులు శ్రీ బండారి గోవిందు 130 (హైదరాబాదు) తృతీయులు శ్రీ దేవానంద్ 95 (హనుమకొండ).

ప్రథమ శ్రేణి

3 11 12 13 18 25 38 81 82 83 84 85 86 87 88 89 91 92 93 95 96 99 100 01 04 06 20 21 22 29 30 31 32 33 34 36 37 38 39 40 47 61 62 67 68 69 71 96 99 204 11 19 32 34 55 62 64 65 73 96 98 99 306 10 11 20 21 39 45 46 50.

ద్వితీయ శ్రేణి

1 5 8 9 15 19 21 22 23 26 30 31 32 37 39 57 58 66 67 68 69 70 75 76 77 90 97 98 105 08 09 10 12 13 14 23 49 50 54 55 63 65 66 70 73 81 82 203 08 18 20 23 25 27 28 29 39 41 51 57 60 63 69 72 78 301 04 36 44 47

తృతీయ శ్రేణి

2 4 16 17 27 28 29 34 43 59 60 62 64 65 72 73 74 94 118 24 25 35 41 43 48 51 53 56 57 58 60 64 72 84 89 93 94 201 05 06 22 30 33 40 42 46 48 52 56 61 66 68 70 71 83 84 87 88 94 95 97 307 08 18 22 32 34 35 41 43 48 49.

ప్రవేశపరీక్ష

ప్రథమ శ్రేణి:— 88 పి. నరసమ్మ (హైదరాబాదు).

ద్వితీయ శ్రేణి:— 14 26 35 36 45 46 66 71 81 85 107 09 22 23 40.

తృతీయ శ్రేణి:— 13 27 28 29 30 32 38 39 41 43 50 51 56 70 72 75 76 78 90 97 98 100 01 02 06 08 25 30 38 39.

విశారద పూర్వభాగము

3 5 6 11 12 13 16 17 18 24 26 30 32 36 44 47 50 56 58 59 60 64 66 67 76 79 81 82 83 99 101 05 08 09 10 11 12 13 15 16 17 18 19 21 23 26 27 28 29 30 32 35 36 37 38 57 58 59 60 61 83 87 99 204 05 06 15 16 17 18 21 23 29 30 33 35 36 37 38 39 40 42 43 45 46 47 48 50 55 61 62 63.

విశారద ఉత్తరభాగము

ద్వితీయ శ్రేణి:— 34 50 53 76 111 12 16.

తృతీయ శ్రేణి:— 9 11 13 16 17 18 20 21 22 24 25 26 27 28 29 30 35 38 40 41 43 44 45 46 47 48 49 54 55 56 57 58 60 67 69 70 71 72 73 75 77 78 79 80 81 82 83 84 85 86 87 88 92 93 96 98 99 100 01 02 03 04 05 07 08 09 15 19 20 21 22 23 25 27 30 31 32 36.

అభ్యర్థి పత్రములలో సరిగా పూరింపక పొరపాట్లు చేసినందున ఈ క్రింది సంఖ్యల వారి ఫలితాలు ఆపబడినవి.

ప్రవేశ పరీక్ష:— 15 16.

విశారద పూర్వభాగము :— 10 14 25 48 57 65 71 74 80 114 24 31 33 203 12 19 31 32 41 44 52 59 66.

ఉత్తర భాగము:— 8 15 33 36 37 39 42 74 113 14 18 29 34 35 37.

ద. ఆఫ్రికాలో నల్లవారి పాలనకు అమెరికా మద్దతు

దార్—ఎస్—సలాం, ఏప్రిల్ 26: దక్షిణాఫ్రికాలో నల్లవారి మెజారిటి పరిపాలనను అమెరికా సూత్రప్రాయంగా బలపరుస్తుందని, ఆఫ్రికా ఆర్థికాభివృద్ధి కృషిలో పాల్గొనాలనికూడా తమ దేశం ఆలోచిస్తున్నదని అమెరికా విదేశాంగమంత్రి డా. హెన్రీ కిసింజర్ చెప్పారు.

డా, కిస్సింజర్ ఆఫ్రికాదేశాల పర్యటన సందర్భంగా నిన్న యిక్కడకు వచ్చారు.

నైరోబీలో మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో మార్పు తీసుకురావడానికి అమెరికా బలప్రయోగానికి పూనుకోదని, తెల్లవారి పైవారిటీ ప్రభుత్వాలపై వత్తిడి తెస్తుందని ఆయన అన్నారు.

66 కోట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: మేఘాలయలో కోపిల్లి వద్ద రు. 66 కోట్ల ఖర్చుతో నిర్మించే జలవిద్యుత్ కర్మాగారానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం శంకుస్థాపన చేశారు. అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లలో ప్రధాని నాలుగురోజుల పర్యటన సందర్భంగా ఈ శంకుస్థాపన జరగడం దేశంలోని ఈశాన్య ప్రాంతం సత్వరాభివృద్ధిని సూచిస్తుందని ఇక్కడ భావించబడుతోంది. ఈ ఉత్సవంలో ప్రధానికి స్వాగతం చెప్పి పాల్గొనేందుకు వేలాది ప్రజలు వేలాది ప్రజలు విచ్చేశారు.

దేశం ఒకయుగంలోంచి మరో యుగంలో అడుగుపెడులోందని ప్రధాని తమ ప్రసంగంలో అన్నారు. పేదరికాన్ని తుడిచిపెట్టి, వెనుకబడినతనం నుంచి బయటపడేందుకు బ్రహ్మాండమైన కృషి ఇప్పుడు మన దేశంలో జరుగుతున్నదని ఆమె చెప్పారు. సామాన్యుని జీవితం మెరుగుపరచి, అభివృద్ధి సాధనకు ఇదొక్కటే మార్గమన్నారు.

పేదరికాన్ని తొలగించెట్టడం తప్పని సరే. ప్రతి పౌరునికి తన అభిప్రాయాన్ని వెల్లడించే సమాజాన్ని, నిర్మించుకోడం అంతకన్నా ముఖ్యం అన్నారామె.

ఇటానగర్, జోర్హాట్, గౌహతి, షిల్లాంగ్‌లలో జరిపిన పర్యటనలో ప్రతిచోటా కొత్త ఆర్థిక కార్యక్రమం అమలులో ప్రజలు ప్రభుత్వంతో చేతులు కలపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇది రాజకీయమైందని, జాతి కంతటికీ సంబంధించిందని చెప్పారు. సమాజంలో పేద, వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధిని త్వరితం చేయడమే దీని లక్ష్యమన్నారు.

ఐ. ఐ. టి. లలో షెడ్యూల్డు కులాల విద్యార్థులకు సరాసరి ప్రవేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: హయ్యర్ సెకండరీ పరీక్షలో సైన్సు, సెన్సులేని సబ్జెక్టులలో 50 శాతానికిపైగా మార్కులు తెచ్చుకునే షెడ్యూల్డ్ కులాల, తెగల విద్యార్థులు, 1976—77 లో కూడా ఐ. ఐ. టి. లలో సరాసరి ప్రవేశానికి అర్హులు,

సబ్జెక్టు ప్రవేశపరీక్ష లో సేటాయించిన కోటా నాకు సీటికి లేదా అదనపు సౌకర్యం కల్పించబడింది.

గత ఏడాది ఐ. ఐ. టి. లలో 242మంది షెడ్యూలులు, తెగల విద్యార్థులు చేరారు. వీరిలో 191 మంది సరాసరి చేరారు.

భారతదేశంలోని సఫలీకృతులైన రైతులు చెప్పుట ఏమంటే:



రేపే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

ఈ దిగువ కేంద్రములలో

అలంకార్ థియేటర్ (ఎయిర్ కూల్డ్)	- విజయవాడ
శ్రీ వెంకటేశ్వర (ఏ. సి.) థియేటర్	- విజయవాడ
శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్	- గుంటూరు
అలంకార్ థియేటర్	- గుంటూరు
రాజేశ్వరి కళామందిర్	- విశాఖపట్నం
మనోరమ థియేటర్	- విశాఖపట్నం
కుమారి పిక్చర్ ప్యాలెస్	- రాజమండ్రి
అశోక్ మహల్	- రాజమండ్రి
దేవి 70 mm (ఏ. సి.) థియేటర్	- కాకినాడ
రాధా థియేటర్	- నెల్లూరు
మాధవ థియేటర్	- నెల్లూరు
ఎస్. సి. యస్. థియేటర్	- విజయనగరం
అంబికా డీలక్సు థియేటర్ (ఎయిర్ కూల్డ్)	- ఏలూరు
శ్రీ సత్యకృష్ణ ప్యాలెస్	- భీమవరం
నటరాజ్ థియేటర్	- భీమవరం
కృష్ణ కిషోర్ టాకీస్	- మచిలీపట్టణం
నటరాజ్ థియేటర్	- మచిలీపట్టణం
రత్నా టాకీస్	- తెనాలి
శ్రీ వెంకటేశ్వర థియేటర్స్	- గుడివాడ
శ్రీనివాస మహల్	- శ్రీకాకుళం
థియేటర్ శ్రీ లక్ష్మి	- అనకాపల్లి
శ్రీ వెంకటరమణ పిక్చర్‌ప్యాలెస్	- అమలాపురం
పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్	- తణుకు
రామ్‌తులసీ థియేటర్	- తాడేపల్లిగూడెం
శ్రీ బాలకృష్ణ సూపర్ డీలక్స్ థియేటర్	- ఒంగోలు
నాజ్ థియేటర్	- చీరాల
ప్రసాద్ పిక్చర్ ప్యాలెస్	- చీరాల
గజలక్ష్మి ప్యాలెస్	- పాలకొల్లు
సంధ్యా పారడైస్	- నరసరావుపేట
శ్రీ వెంకటేశ్వర టాకీస్	- తిరుపతి
శ్రీ వెంకటేశ్వర(డీలక్సు)థియేటర్	- చిత్తూరు
శ్రీ మల్లిఖార్జున పిక్చర్ ప్యాలెస్	- మదనపల్లె
శ్రీ లక్ష్మీరంగ పిక్చర్ ప్యాలెస్	- కడప
ఆనంద్ (ఏ. సి.)	- కర్నూలు
గౌరీ సినీ కాంప్లెక్సు	- అనంతపూర్
ప్రభాకర్ పిక్చర్ ప్యాలెస్	- ఆదోని
ద్వారకా టాకీస్	- ఆదోని
రాయల్ పిక్చర్ ప్యాలెస్	- బళ్ళారి
సుదర్శన్	- హైదరాబాద్
మీరా	- హైదరాబాద్
శోభనా	- హైదరాబాద్
అంజలి	- సికింద్రాబాద్
నరోజ్ టాకీస్	- వరంగల్
అలంకార్ టాకీస్	- హనుమకొండ
రమేష్ టాకీస్	- నిజామాబాద్
రాఘవమహల్	- ఖమ్మంమెట్
శ్రీకృష్ణ టాకీస్	- పర్లాకిమిడి